సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం | 8 మే 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 195
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ ఏకాదశి మ.1.42, ఉత్తరా రా.10.10 వరకు, వర్జ్యం ఉ. 5.49 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.51 నుంచి 10.41 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

## ఆపరేషన్ సిందూర్
# అదరహో

### దేశం గర్వకారణమైన క్షణమని ప్రధాని మోడీ హర్షం

- ప్రత్యేకంగా పర్యవేక్షించిన ప్రధాని మోడీ
- రాష్ట్రపతి ముర్ముతో మోడీ ప్రత్యేక భేటీ
- ఉగ్రస్థావరాలపైదాడుల విషయమై వివరణ
- రానున్న రోజులలో మరిన్ని దాడులుంటాయని వెల్లడి
- మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన
- ఉగ్రవాద శిబిరాలపై దాడులను వెల్లడించిన భారత ఉన్నతాధికారులు

ఆపరేషన్ సిందూర్‌తో పాక్ భూభాగంలో మన బలగాలు విజయవంతంగా దాడులు చేపట్టాయి. ఈ పరిణామాలపై మోదీ స్పందించారు. పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ స్ట్రైక్స్ గురించి ప్రధాని సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమైన దాడిగా ఆపరేషన్ సిందూర్‌ను అభివర్ణించారని సమాచారం పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు.


6లో

## అప్రమత్తంగా ఉండండి


6లో

### సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, సీఎస్‌లతో అమిత్ షా సమావేశం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కొద్దిసేపటిక్రితం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తర్రప్రదేశ్, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

## ఆపరేషన్ సిందూర్‌పై పోలీసులకు
# సీఎం ఆదేశాలు

- పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారిపై నిఘా పెట్టాలి
- రాష్ట్రంలో కనిపిస్తే అదుపులోకి తీసుకోవాలి
- విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని సూచించిన సీఎం
- అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలి పోలీసులకు దిశా నిర్దేశం చేసిన సీఎం
- పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం


3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిబిరాలు లేపేశాం


6లో

### ఆపరేషన్ సిందూర్‌పై విదేశాంగశాఖ, రక్షణ శాఖ ప్రకటన

విదేశాంగశాఖ, రక్షణశాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించింది. ఉగ్ర ఘటనలపై మీడియా సమావేశంలో వీడియో ప్రదర్శించింది. ఈ మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాతో మాట్లాడారు.

## ఉగ్ర స్థావరాలపై ఆర్మీ
# మెరుపు దాడులు

- అర్ధరాత్రి 'ఆపరేషన్ సిందూర్'
- పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం
- మిస్సైళ్లలో 9 శిబిరాలపై దాడి చేసి విధ్వంసం
- కనీసం వంద మంది ముష్కరులను మట్టు పెట్టిన భారతసైన్యం
- పలు ఉగ్రవాద కేంద్రాలను పసిగట్టామన్న ఆర్మీ అధికారులు
- బదులు తీర్చుకుంటామంటూ పాక్ ప్రకటన

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ చేపట్టి మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. క్షిపణులతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి.


6లో

### మహిళల పయాణంపై
## పొన్నం ఆరా


2లో

- ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రయాణం
- సమస్యలు అడిగి తెలుసుకోవడంపై ప్రయాణికుల హర్షం

ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణించారు. దుద్దేడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి. మంత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకోవడంపై ప్రయాణికుల హర్షం.

### ప్రజా పాలనే
## ప్రభుత్వ ధ్యేయం


2లో

- సంక్షేమ పథకాలకు లోటు లేకుండా పాలన
- ఉచిత బస్సు ప్రయాణం నుంచి.. సన్న బియ్యం పంపిణీ వరకు ఎన్నో పథకాల అమలు
- ప్రభుత్వ ఉద్యోగుల పని ఒత్తిడి తగ్గించేందుకు ఖాళీగా వున్న ఉద్యోగాల భర్తీ
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

## అంతా ఇంతే!



ముందు మొదలు పెట్టింది మనమే కదా

### లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు



- పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ డమాల్
- 105 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 34 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 3,470 పాయింట్లు నష్టంతో కొనసాగుతున్న పాక్ ఎక్స్ఛేంజ్ ఇండెక్స్ కరాచీ-100

### బీసీ మేలు కోలుపు రథ యాత్రకు
## అపూర్వ స్పందన

- అడుగడుగున స్వాగతం పలుకుతున్న బీసీ కుల సంఘాల నేతలు
- మేమెంతో మాకంత వాటా సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్


2లో

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర బుధవారం ఉట్నూర్ పట్టణానికి చేరుకున్నది.

## బీసీల బాంధవుడు ప్రధాని మోడీ

- జన గణనలో కులగణ నిర్ణయం చారిత్రాత్మకం
- కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ఖాయం
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య


2లో

### అయోధ్యలో తెలుగు భక్తుల కోసం
## భూమి కేటాయించండి


2లో

### యూపీ సీఎంను కోరిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్

తెలుగు భక్తుల కోసం అయోధ్య, కాశీలో వసతి, పార్కింగ్ వంటి నిర్మాణాలకు భూమి కేటాయించాలి యూపీ సీఎంకు లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

# మహిళల ఉచిత ప్రయాణం పై ఆరా

- ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రయాణం
- సమస్యలు అడిగి తెలుసుకోవడంపై ప్రయాణికుల హర్షం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆర్టీసీ బస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణించారు. దుద్దేడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సు లో ప్రయాణం చేసిన మంత్రి. మంత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకోవడం పై ప్రయాణికుల హర్షం. బస్సులో ప్రయాణిస్తున్న మహిళల తో ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ లో అందుతున్న ఉచిత ప్రయాణం పై ఆరా తీశారు..ఉచిత ప్రయాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళా ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కరీంనగర్ డిపో కి చెందిన ఎక్స్ ప్రెస్ బస్సులో చాలా వరకు మహిళా ప్రయాణికులు ఉండడంతో మహా లక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ కి ప్రతి నెల ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ నీ నిర్వీర్యం చేస్తే తాము ఆర్టీసీని నిలబెట్టామని తెలిపారు. ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికి తెలంగాణ ఆర్టీసీ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడారు..బాగా చదువుకోవాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్ ,కండక్టర్ తో మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని నిన్న జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పమన్నారు. సమ్మె పై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నంప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా పాలనే ప్రభుత్వ ధ్యేయం

- సంక్షేమ పథకాలకు లోటు లేకుండా పాలన
- ఉచిత బస్సు ప్రయాణం నుంచి.. సన్న బియ్యం పంపిణీ వరకు ఎన్నో పథకాల అమలు
- ప్రభుత్వ ఉద్యోగుల పని ఒత్తిడి తగ్గించేందుకు ఖాళీగా వున్న ఉద్యోగాల భర్తీ
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజలు కోరుకున్న పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. అణగారిన వర్గాల పట్ల ప్రభుత్వం ప్రేమతో ఉందని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గిరిజన పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టువల్ రెసిడెన్షియల్ టీచర్స్ -సీఆర్టీ సంఘాల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ప్రేమ ఉంది కాబట్టి మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగు ల పని ఒత్తిడి తగ్గించేందుకు ఖాళీ గా వున్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అటు ఉద్యోగులు, ఇటు ప్రజల పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నాం. సంక్షేమ పథకాలకు ఏ లోటు లేకుండా చూసుకుంటున్నాం. ఉచిత బస్సు ప్రయాణం మొదలుకొని.. సన్న బియ్యం పంపిణీ వరకు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలు ఏమన్నా ఉంటే ప్రభుత్వం దృఎష్టికి తీసుకురండి. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందాం. పట్టువిడువులు ఉండాలి.. తెగేదాకా లాగవద్దు. మంత్రులు ఉద్యోగులు వేరువేరు కాదు. ఇద్దరు సమన్వయంతో పనికిస్తేనే సంక్షేమం అభివృఎద్ధి పరుగులు పెడుతుంది. కొంత ఆలస్యమైనా ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నాం. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సీఆర్టీ ల సమస్యల ను పరిష్కరిస్తాం. ఏపీ లో సీఆర్టీల సమస్యలు పరిష్కారమైన.. ఇక్కడ టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల వారి సమస్యలు పరిష్కారం కాలేదు. మా దృఎష్టికి మీ సమస్యలు వచ్చిన వెంటనే. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాము. రెగ్యులరైజేషన్ మినహా అన్ని సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఉద్యోగ క్రమబద్ధీకరణకు న్యాయ పరమైన చిక్కులు ఉన్నాయి. అది మినహా మిగిలిన అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది. సీఎంని ఒప్పించి సంతకం చేయించే బాధ్యత నాది. వారం పది రోజుల్లో మీరు కోరిన నాలుగు సమస్యలను పరిష్కరిస్తాం. విద్యలో గిరిజన ఆదివాసి విద్యార్థుల ఎదుగుదల కోసం సీఆర్టీ లు పనిచేయాలి. పదో తరగతి ఇంటర్ పరీక్షల్లో గిరిజన ఆశ్రమ విద్యా సంస్థలు మంచి ఫలితాలు సాధించాయి. ఇతర విద్యాసంస్థలతో పోలిస్తే మెరుగైన ఫలితాలు సాధించాయి. దీనికి కృఎషి చేసిన సీఆర్టీలు, ఐటిడిఎ అధికారులు, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులకు అభినందనలు. మంచి ఫలితాలతో సంతృఎప్తి చెందకుండా స్టేట్ ర్యాంక్స్ సాధించేలా పనిచేయాలి. గిరిజన ఆశ్రమ విద్యాసంస్థలను ఆధునికరిస్తాం. మరమ్మతులు, రంగుల కోసం బడ్జెట్ విడుదల చేస్తాం . త్వరలో ఐటీడీఏ పరిధిలో సీఆర్టీ ల సమావేశాలు ఏర్పాటు చేస్తాం. ఆదివాసి గిరిజన ఆవాసాల్లో సమస్యలను సి ఆర్ టి లు ప్రాథమిక బాధ్యతగా స్వీకరించండి. వాటిని మాకు నివేదిస్తే పరిష్కరిస్తామని మంత్రి సీతక్క తెలియజేశారు. అనంతరం తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపిన మంత్రి సీతక్కకు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి ఘన సన్మానం చేసిన సీఆర్టీలు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాల సాధనలో కృఎషి చేసిన ఎస్టి సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, సీఆర్టీ లకు సన్మానం చేసిన మంత్రి సీతక్క



మంత్రి సీతక్కతో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది. మంత్రి సీతక్కతో సమావేశమైన ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది. ఈ సందర్భంగా తమ పెండింగ్ జీతాలు విడుదల చేయించిన మంత్రి సీతక్కకు కృఎతజ్ఞతలు తెలిపి సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు. గత పదిండ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను మంత్రి దృఎష్టికి తీసుకువచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు. తమను వివిధ కేటగిరీలుగా విభజించడం వల్ల మేమెంతో నష్టపోతున్నామని.. అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మంత్రిని కోరిన ఫీల్డ్ అసిస్టెంట్లు. ఆంధ్ర ప్రదేశ్ లో అనుసరిస్తున్నట్లుగా తెలంగాణలో అందరినీ ఒకే కేటగిరీగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. జీతాల్లో కోత విధించేందుకు తెచ్చిన 4779 సర్క్యులర్ను రద్దు చేయాలని మంత్రిని కోరారు. తక్షణం స్పందించిన మంత్రి సీతక్క. సంబంధిత అధికారుల కు ఏపీ విధానాన్ని అధ్యయనం చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క. జీతాల్లో ఎలాంటి కోతలు లేకుండా.. వారితో చేయించుకున్న పనికి వేతనం దక్కేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. బడ్జెట్ తో సంబంధం లేని పాలనపరమైన సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించిన మంత్రి సీతక్క. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది సంఘాలు ప్రతినిధులతో త్వరలో సమావేశ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క.

# భారత్ శక్తి నిరుపించిన ఆర్మీ

### ఆపరేషన్ సిందూర్‌పై మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: జమ్ముకశ్మీర్లోని పహల్గామ్ ఉగ్రదాడిపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై ఇండియన్ ఆర్మీ మెరుపుదాడులకు దిగింది. ఈ దాడుల్లో 30 మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. ఇక ఆపరేషన్ సింధూర్ను ప్రతీఒక్కరూ సమర్థిస్తున్నారు. అధికార విపక్ష నేతలు అందరూ కూడా ఆపరేషన్ సింధూర్ను సమర్థిస్తూ జైహింద్ అంటూ పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఆపరేషన్ సింధూర్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులపై ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. భారత సెల్యూట్ చేశారు. పాకిస్తాన్లోని తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత ఆర్మీకి సెల్యూట్. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే శక్తి ఆర్మీకి ఉంది. జైహింద్ అంటూ కేటీఆర్ పోస్ట్ చేశారు.

### అయోధ్యలో తెలుగు భక్తుల కోసం

# భూమి కేటాయించండి

### యూపీ సీఎంను కోరిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు భక్తుల కోసం అయోధ్య, కాశీలో వసతి, పార్కింగ్ వంటి నిర్మాణాలకు భూమి కేటాయించాలి యూపీ సీఎంకు విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాల నుండి అయోధ్య శ్రీరామమందిరం మరియు కాశీ విశ్వనాథ ఆలయ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయోధ్య శ్రీ రామమందిరం మరియు కాశీ విశ్వనాథ ఆలయాలను దర్శించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి తరలివస్తున్న భక్తుల కోసం ప్రత్యేక వసతుల కల్పనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ క్రమంలో భక్తులకు తక్కువ ధరలకు సురక్షితమైన వసతి, భోజన, పార్కింగ్, శుచి గృఎహాల వంటివి అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్ల అవసరం ఉంది. ఈ అవసరాన్ని దృఎష్టిలో పెట్టుకుని, (డా. కె. లక్ష్మణ్, ఎంపీ రాజ్యసభ) లక్నోలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి.. కాశీ మరియు అయోధ్యలో వసతి, భోజన, పార్కింగ్, శుచి గృఎహాల వంటి నిర్మాణానికి అవసరమైన భూమిని కనీసం 2000 చదరపు గజాల నుండి 1 ఎకరం వరకు కేటాయించాలని కోరారు. భూమిని కేటాయించిన తర్వాత, అవసరమైన వసతుల నిర్మాణాన్ని నా ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా లేదా ఇతర సంబంధిత నిధుల సహాయంతో చేపడతానని సీఎం గారికి తెలియజేశాను. దక్షిణాది రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా తెలంగాణ నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటంతో, వారిని దృఎష్టిలో పెట్టుకుని ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువెళ్తున్నాను. ఈ విషయం పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం చాలా ఆనందంగా ఉంది. దీంతో భక్తుల యాత్రను మరింత సౌకర్యవంతంగా మార్చడమే కాకుండా, తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందన హర్షణీయం అని అన్నారు. భవిష్యత్లో తెలుగు భక్తుల యాత్ర మరింత సౌకర్యవంతంగా, గౌరవప్రదంగా ఉండేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

### ఉగ్రవాదానికి సమాధానంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిన

# భారత సైన్యానికి సెల్యూట్

### బి.జె.ఎల్.పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం అభినందనీయం. పాకిస్తానులోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్దసంఖ్యలో ఆపరేషన్ సింధూర్ ద్వారా హతమార్చిన భారత సైన్యానికి అభినందనలు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల దశప్రజలంతా గర్వపడుతున్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసేలా చర్యలు తీసుకోవాలంటూ సైన్యానికి ఆదేశిచాడం ద్వారా భారత ప్రధాని మోదీ గారు తీసుకున్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలువనుంది. భారతీయులకు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను మోదీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, వాటి అంతు చూస్తుందని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని మోదీ గారు మరోసారి నిరూపించారు. ఆత్మగౌరవ భారత్ ను, దుర్భేధ్య భారత్ ను తన సమర్ధ నాయకత్వం ద్వారా ఆవిష్కరిస్తున్న ప్రధాని మోదీకి, భారత సైన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి, ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి అండగా దేశప్రజలంతా నిలబడాల్సిన సమయమిది అని అన్నారు.

### ఆపరేషన్ సిందూర్‌ను

# అవమాన పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ను కించపరిచిన ప్రొఫెసర్ సుజాతపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం సాహసోపేతంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల దేశమంతటా గర్వంతో స్పందిస్తున్న తరుణంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వహిస్తున్న రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు మరియు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరపెల్లి సుజాత అభ్యంతరకరంగా, హేళన చేస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదుల దాడిలో అమాయక 26 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనకు బదులుగా, ఉగ్రవాదులపై.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల ప్రొఫెసర్ సుజాత శవాలు, శకలాలు, రక్తసింధూరం అంటూ అపహాస్యం చేయడం, దేశ భద్రతను తక్కువ చేయడమే కాకుండా, దేశభక్తి, రాజ్యాంగ నిబద్ధతను అవమానపరిచే చర్య అని అన్నారు..ఇలాంటి వ్యాఖ్యలు చేసే వ్యక్తి ప్రభుత్వ పదవుల్లో కొనసాగడం రాష్ట్ర ప్రజలకు, యువతకు, విద్యార్థులకు తప్పుదారి చూపే అంశం. రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి డిమాండ్ చేశారుసుజాతపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, ప్రొఫెసర్ పదవి నుంచి ఆమెను సస్పెండ్ చేయాలి.తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వం నుంచి తక్షణమే



తొలగించాలి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజంగా దేశాన్ని ప్రేమించే నాయకుడై ఉంటే, దేశ భద్రతను కించపరిచే వ్యక్తిని ప్రోత్సహించకూడదు. అధికార పదవుల్లో ఇలాంటి అర్బన్ నక్సల్ భావజాలాన్ని కలిగినవారిని తక్షణమే తొలగించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికైనా భద్రతా బలగాలు మాత్రమే కాదు, వారికి అండగా నిలిచే ప్రజల మనోభావాలను గౌరవించాలి. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెడుతారని గుర్తించాలన్నారు.

# బీసీ మేలు కోలుపు రథ యాత్రకు అనూహ్య స్పందన

- అడుగడుగున స్వాగతం పలుకుతున్న బీసీ కుల సంఘాల నేతలు
- మేమెంతో మాకంత వాటా
- సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కొలువు రథ యాత్ర బుధవారం ఉట్నూర్ పట్టణానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినాదంతో బీసీ మేల్కొవు రథ యాత్ర ఉట్నూర్ పట్టణ కేంద్రానికి చేరుకున్నది, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృఎద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృఎద్ధి ద్వారా దేశ అభివృఎద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృఎద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు,
గతంలో బీసీల ప్రాథమిక హక్కయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృఎద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృఎద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్రకు స్థానిక వివిధ కుల సంఘాల నాయకులు శ్రీపతి లింగాగౌడ్, కొందరి రమేష్, బింగి వెంకటేష్, కాలేరి రవిచందర్,
ఓలేవు భుజంగరావు, పందిరి భీమన్న, చింతల భీమన్న, రమణ, కొత్త సత్యనారాయణ, లక్ష్మణ్, సిరివెరి లింగన్న, దావులే అంగతు, రమేష్ తదితరులు స్వాగతం పలుకగా ప్రణయ్ అధ్యక్షత వహించారు,
ఈ సందర్భంగా సిపతి లింగాగౌడ్, కొందరి రమేష్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌పై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పాకిస్తాన్పై భారత బలగాలు దాడులు చేశాయి. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు దాడులు జరిపారు. ఆపరేషన్ సింధూర్ను పలువురు ప్రముఖులు అభినందనలు తెలువుతున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా ఆపరేషన్ సింధూర్కు సపోర్టు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆపరేషన్ సింధూర్కు అభినందనలు తెలిపారు. పాకిస్థాన్లోని ఉగ్రవాద లక్ష్యాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని తెలిపారు. జై హింద్.. ఆపరేషన్ సింధూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

# రేవంత్ సర్కార్ రైతులను ముంచింది

- స్థానిక ఎమ్మెల్యే కనిపించడం లేదు
- బీఆర్ఎస్ హయాంలోనే రైతులకు మేలు
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర మోసానికి గురయ్యారని,రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు బోనస్,నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించడంలో విఫలమయ్యారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఇటీవల అకాలంలో కురిసిన వడగండ్ల వాన వల్ల సిర్పూర్ నియోజకవర్గం,కౌటాల మండలంలో సుమారు 2వేల ఎకరాల్లో వరి పంట నష్టం కావడంతో సాండ్గాం,వీరవెల్లి,పార్డి గ్రామాల్లో పర్యటించి పంట పొలాలను పరిశీలించి,రైతుల బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 40 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రైతులు మళ్లీ ఎక్కడ పరిహారం అడుగుతారోనని ముందే నన్ను కోసినా రూపాయి లేదని అంటున్నారని విమర్శించారు. సన్న బియ్యం వేయాలని ప్రభుత్వం చెప్తేనే రైతులు వేశారు కానీ,తీరా నష్టం జరిగాక పట్టించుకోవడం లేదన్నారు.అధికారులు కనీసం సర్వే చేయడం లేదని,కేవలం ఆధార్ కార్డులు తీసుకొని వెళ్లి,ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు స్థానిక రైతులు పంట నష్టం గురించి చెప్పినా,ఒక్కసారి కూడా కనీసం పంట పొలాలకు రాకుండా, కనిపించకుండా పోయారన్నారు.బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నా ఏం చేయడంలేదన్నారు. గతంలో ఈస్గాంలో రైతులు నష్టపోగా,ఫసల్ భీమా యోజన కింద పరిహారం ఇప్పిస్తానని చెప్పి అడ్రస్ లేకుండా పోయారని విమర్శించారు.
రైతులకు బిఆర్ఎస్ హయాంలోనే లాభం జరిగిందని,రైతు బంధు,రైతు భీమా,పంట నష్టం,పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతు ఎక్కడా నష్టపోకుండా, మోసానికి గురికాకుండా చూసేవారని గుర్తుచేశారు. తిరిగి రైతులను కుటుంబ సభ్యుల్లాగా రక్షించుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌటాల మండల కన్వీనర్ బండు పటేల్,నియోజకవర్గ యూత్ నాయకులు కాశిపాక రాజు,నవీన్,కార్తీక్,దిలీప్,రింకు మండల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బాంధవుడు ప్రధాని మోడీ

- జన గణనలో కులగణ నిర్ణయం చారిత్రాత్మకం
- కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ఖాయం
- అన్ని వర్గాలకు న్యాయం చేసేలా మోడీ సర్కార్ యోచన
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య
- బీసీల రౌండ్ టేబుల్ సమావేశంలో హర్షం వ్యక్తం చేసిన 96 బీసీ కుల సంఘాల నేతలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ బీసీల బాంధవుడు అని, జన గణనలో కుల గణన నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య తెలిపారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంటుందని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కులగణనపై తగు సూచనలతో కూడిన నివేదికను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు త్వరలో న్యూఢిల్లీకి బీసీ ప్రతినిధుల బృఎందం వెళ్లనుందని తెలిపారు. బుధవారం లక్డీకపూల్ హోటల్ అశోకలో నిర్వహించిన బీసీ సంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాజికవేత్తల రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృఎష్ణమోహన్ రావు, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ఆర్. కృఎష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, బీసీ సంఘం నేతలు గొరిగె మల్లేష్ యాదవ్, అనంతయ్య, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన 96 బీసీ సంఘాల ప్రతినిధులు, బీసీ మేధావులు, సామాజికవేత్తలు ఈ రోజు హైదరాబాద్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్. కృఎష్ణయ్య ప్రసంగిస్తూ, సంవత్సరాలుగా కొనసాగించిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కులగణనకు నిర్ణయం తీసుకుందని, ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే అందరూ నిబద్ధతతో కృఎషి చేయాలని పిలువునిచ్చారు. కులగణన పూర్తయితే పకడ్బంధిగా ప్రణాళికలతో సంక్షేమ పథకాలను అమలు చేయడానికి, రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. కులాల జాబితాలను వునర్వర్గీకరించడానికి, శాతాలను శాస్త్రీయంగా నిర్ధారించడానికి కులగణన అవసరమని వివరించారు. ఇది న్యాయస్థానాల్లో రిజర్వేషన్లను సమర్థించేందుకు అవసరమైన ఆధారాలను సమకూర్చుతుందని వివరించారు. చాలా రోజులుగా కృఎషి చేస్తున్న బీసీ మేధావులు, సామాజికవేత్తలు కేంద్ర ప్రభుత్వానికి సకాలంలో నిర్దిష్ట సూచనలు ఇవ్వాలని కోరారు. త్వరలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో న్యూఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాను స్వయంగా పలు రాష్ట్రాల్లో పర్యటించనున్నట్టు తెలిపారు. కులగణన విజయవంతంగా పూర్తికావాలంటే ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవడానికి న్యూఢిల్లీకి బీసీ ప్రతినిధుల బృఎందం వెళ్లనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ నాయకుల జాబితా రూపొందించబడుతోందని, పూర్తయ్యాక ప్రధాని మోదీని కలుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు.
ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలు కీలక సూచనలపై సుదీర్ఘ చర్చ
కులగణనపై తగు సూచనలతో కూడిన నివేదికను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి సమర్పించేందుకు త్వరలో న్యూఢిల్లీకి బీసీ ప్రతినిధుల బృఎందం వెళ్లనుంది. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జనగణన చట్టం1948లో సవరణలు చేసి కులగణనకు చట్టపరమైన ఆధారాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించారు. గత సెన్సెస్2011 లో జరిగిన లోపాలు పునరావృఎతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి కులగణన పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని, సుప్రీంకోర్టు తీర్పులను సమగ్రంగా పరిశీలించి చట్టపరమైన అడ్డంకులు లేకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య,



ఉపాధి రంగాలలో అమలు త్వరితంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం సుమారు ఐదు గంటలపాటు కొనసాగింది. 96 బీసీ కులసంఘాల ప్రతినిధులు పాల్గొని తమ పూర్తి మద్దతును ప్రకటించారు. బీసీ మేధావులు, సామాజికవేత్తలు కేంద్ర ప్రభుత్వానికి పలు నిర్దిష్ట సూచనలు చేశారు. ఈ సందర్భంలో సమావేశంలో పొందుపరిచిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.
సమావేశ తీర్మానాలు: కులగణనపై తగు సూచనలతో కూడిన నివేదికను ప్రధానికి సమర్పించేందుకు న్యూఢిల్లీకి బీసీ ప్రతినిధుల బృఎందం త్వరలో వెళ్లాలి.
జనగణన చట్టం1948లో సవరణలు చేసి కులగణనకు చట్టపరమైన ఆధారాన్ని కల్పించాలి.గత సెన్సెస్2011 లోపాలు వునరావృఎతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి కులగణన పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలి.సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించి ముందస్తు ప్రణాళిక రూపొందించాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి రంగాలలో అమలు తక్షణమే చేపట్టాలి.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన వివరాలను బయట పెట్టాలి.మే రెండవ వారంలో కానిస్ట్యూషన్ క్లబ్, న్యూ ఢిల్లీ, లో జాతీయ స్థాయి కుల గణన సదస్సు నిర్వహించాలి.

# ఆపరేషన్ సిందూర్‌పై పోలీసులకు సీఎం ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో బుధవారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టం చేశారు. అత్యవసర సర్వీస్లు అందించే విభాగాల ఉద్యోగులు సెలవులు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇవాళ(బుధవారం) ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని అన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఎంపీ ఈటల రాజేందర్ ఇంటికి చిన జీయర్ స్వామి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారు బుధవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నివాసానికి వచ్చారు. సంప్రదాయ బద్ధంగా ఈటల సాదర స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ చినజీయర్ స్వామి వారికి పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్న ఈటల రాజేందర్, జమున దంపతులు.

## కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో ఉత్తమ్ భేటీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సిడబ్ల్యుసి ఛైర్మన్ అతుల్ జై తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ నీటిపారుదలకు సంబంధించి అనేక విషయాలపై ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఇవాళ భేటీ అయ్యారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ(ఎన్.డి.ఎస్.ఏ) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇంకా.. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల గురించి చూస్తే.. సమ్మక్క, సారక్క, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు. కృష్ణానది పై పలు చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు అంశం కూడా ఉంది. అనంతరం సమావేశం గురించి ఉత్తమ్ వివరాలు వెల్లడించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీ లను వునరుద్ధరించాలా లేదా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ డిజైన్.. ఆపరేషన్ లోపాలు ఉన్నాయని ఎన్ డి ఎస్ ఏ నివేదిక స్పష్టం చేసింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ వునరుద్ధరణ ఎలా చేయాలని మార్గాలు అన్వేషిస్తున్నాం. డిపిఆర్ లో చూపెట్టిన స్థలం వేరు, ఒక ప్రాంతంలో కడతామని మరో ప్రాంతంలో మేడిగడ్డ కట్టారు. మేడిగడ్డ , సుందిళ్ల బ్యారేజ్ ల విషయంలో సిడబ్ల్యుసి సంప్రదింపులతో ముందుకు వెళ్లాలని ఎన్డీఎస్ఏ సూచించింది. పాడైపోయిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించా. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టిఎంసిల నీటి కేటాయింపులు వేగంగా జరపాలని కోరా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కి 90 టీఎంసీలు నీటి కేటాయింపులు చేశారు. మొదటి ఫేస్ కింద వాటిలో తక్షణమే 45 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు కృష్ణాజలాలకు టెలిమెట్రీ పెట్టాలని కోరాం. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ కొంత ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి రిటెన్షన్ వాల్ ను నిర్మించాలని కోరాం. అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

కూకట్‌పల్లి సర్కిల్-24
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.02/GHMC/KPC-24/EE2025-26, తేది: 17-05-2025

**పని పేరు:** అభివృద్ధి పనులు. **అంచనా వ్యయం : 4.01 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 08-05-2025 ఉ॥ 11.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 12-05-2025 ఉ॥ 11.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ డి. గోవర్ధన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, కూకట్‌పల్లి సర్కిల్ - 24, సెల్: 9154299633. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూకట్‌పల్లి సర్కిల్-24, GHMC

DIPR.RO.No.1496-PP/CL/Advt/1/2025-26 , Dt: 07-05-2025



**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-14, టెండరు ప్రకటన

RFQ No. 05/EE/Cir-14/GHMC/2025-26, తేది: 06-05-2025

**పని పేరు:** GHMC, D-14 కింద చిడిబజార్ స్టోర్స్‌లోని బిటుమెన్ ట్యాంక్ లోపల DM 35 డస్ట్ కలెక్టర్ యూనిట్ మరియు పైప్ లైన్ సెట్ సరఫరా **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : సీల్డ్ కొటేషన్స్.స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం :** 12-05-2025 మ॥ 3.00 గం॥లకు. **సీల్డ్ కొటేషన్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం:** 12-05-2025 సా॥ 5.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC, ఖైరతాబాద్, సెల్: 9701111524. గమనిక: స్పెసిఫికేషన్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ 14, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్ నుండి పొందవచ్చు మరియు సీలు వేసిన కొటేషన్‌లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ 14, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించాలి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, గోషామహల్, కెజడ్, GHMC

DIPR.RO.No.1464-PP/CL/Advt/1/2025-26 , Dt: 07-05-2025



**IIFL FINANCE**

CIN: L67100MH1995PLC093797
**Regd. Office:** IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

**బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు**

మేము, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ (''ఐఐఎఫ్ఎల్'') డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. కింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం **12.05.2025**న ఉదయం **10:00** గంటల నుండి క్రింది జిల్లా కేంద్రంలో -హైదరాబాద్-నారాయణగూడ జిఎల్- #3-5-1049, 1సెయింట్ ఫ్లోర్, నారాయణగూడ ''ఎక్స్'' రోడ్, హైదరాబాద్ - **500029**, (టి ఎస్). నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో ఏదైనా మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, ఐఐఎఫ్ఎల్ అదే నియమ నిబంధనల తో ఏదైనా తదుపరి తేదీలో పేర్కొన్న వేలాన్ని నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

గోల్ లోన్ **A/C** నం: GL34312952, GL34305808, GL31965773, GL31882029, GL33562133, GL34193682, GL34155582, GL34233596, GL34126464, GL34258262, GL34315524, GL34300803, GL34340158, GL31887063, GL34179293, GL34189738, GL33704219, GL34229048, GL33035237, GL26617779, GL34215373, GL34202624, GL27271760, GL32686574, GL32681278, GL32796021, GL32802990, GL34085954, GL34060584, GL34189172, GL34165889, GL34151113, GL32882961, GL34288604, GL23592615, GL29138688, GL33003909, GL33004155, GL34240599, GL34248522, GL34264243, GL34046201, GL34030167, GL32082972, GL32097480, GL32455314, GL34030388, GL32470034, GL32688387, GL32672323, GL32754053, GL32774653, GL34014753, GL34306899, GL34313482.

వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఐఐఎఫ్ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.

వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: 08.05.2025
వేదిక: హైదరాబాద్

సదరు/-
అధీకృత సంతకం
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్


# బీసీ ఉద్యమానికి బీసీ ఉద్యోగస్తులు సహకరించాలి

- బీసీ ఉద్యోగుస్తులారా పే బ్యాక్ టు సొసైటీ (సమాజానికి తిరిగి చెల్లించండి)
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అనేక త్యాగాలు,పూలే, సాహు మహరాజ్ పెరియార్,అంబేద్కర్ నుండి మండల్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడి,బీసీలకు 27% రిజర్వేషన్స్ తీసుకొచ్చే వాటి ఫలితంగా కాస్త విద్యా,ఉద్యోగ రంగంలోకి వచ్చాం అని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్ చిరంజీవులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర తొలినాలలో (1993వరకు కేంద్రములో,1973 వరకు రాష్ట్రం లో)రిజర్వేషన్లు లేక 2,3 తరాలు నష్టపోయిన జాతి బీసీల జాతి అని అన్నారు.బీసీ లకు నేటికి బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ,ప్రమోషన్ ల లో రిజర్వేషన్లు లేవు అందువలన కేంద్ర ఉద్యోగాలలో వారి శాతం నేటికీ 22% దాట లేదు. మీరు పొందిన బీసీ లు గుర్తించు కోవాల్సిన విషయమేమిటంటే మీరు పొందిన ఈ ఉద్యోగాలు ఎందరో బీసీ ల త్యాగ ఫలితాలు .అందువలన తిరిగి సమాజానికి పే బ్యాక్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది .మనం ప్రతకటం గొప్ప కాదు మన సమాజ అభివృద్ధి కి పని చేయడం కూడా మన బాధ్యత ,అప్పుడే మన జీవితానికి ఒక అర్థం,పరమార్థం అన్నారు. మీరు నిజమైన బీసీ ఉద్యమ సంఘాలకు ఆర్థిక మద్దతు ఇవ్వండి .అది ఆ సంఘాలకు ఊపిరి పోస్తుంది.ఆర్థిక సమస్య ల తో కొట్టు మిట్టాడుతున్న సంఘాలు ఇంకా చురుకైన పాత్ర పోషిస్తాయి. ఆర్థిక సహాయానికి యాచించాల్సిన అవసరముండదు.ఇంకా నూతన సంఘాలు వచ్చి చురుకైన పాత్ర పోషిస్తాయి అలాగే మీ ఓట్లు బీసీ అభ్యర్థుల గెలువు కు మాత్రమే ఉపయోగించండి లేకుంటే బీసీ ల అభివృఎద్ధి,సంక్షేమం కొరకు పాటు పడిన మహాను భావుల ఆత్మలు క్షోభిస్తాయి .బిసి రాజ కీయ నాయకత్వాన్ని కాపాడండి. మీ ఉద్యోగ నిర్వహణలో బీసీ లకు నిబంధనలకు లోబడి సహాయం చేయ గలరు.మీ సహాయం వారి జీవితాలను నిల బెట్ట వచ్చును అలాగే పదవి విరమణ పొందిన ఉద్యోగులు ఒక విషయం గుర్తుంచుకోండి ,80 సంవత్సరాల వరకు ఇంకా యువకులమే కాబట్టి మీ శక్తియుక్తుల్ని బీసీ ఉద్యమ వ్యాప్తికి వినియోగించండి తద్వారా మీ ఆరోగ్యం బాగుండడమే కాకుండా సమాజానికి మనం ఉపయోగపడేవాళ్ళం అవుతాం బీసీ లకు బ్యాక్ లాగ్ ఖాళీల పూర్తికి గాని,ప్రమోషన్ల లో రిజర్వేషన్స్ గానీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే బీసీ ల ఐక్యతనే పరిష్కారం అని గుర్తు చేశారు.అట్లాగే బీసీ సమాజం దేశ జనాభాలో సగం పైగా ఉన్న రిజర్వేషన్ల విషయంలో 77 సంవత్సరాలుగా బీసీ ల కు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ వేదికలల లో దేశవ్యాప్తంగా బీసీల వెనుకబాటు తనం ముందుకొచ్చిన విషయం అందరికి తెలిసిందే.బీసీ ల ను రాజ్యాంగం లో బ్యాక్వర్డ్ క్లాస్ గా నిర్వచించటమే వారి వెనుక బాటు తనానికి ఒక కారణమమని అభిప్రాయ పడ్డారు . బీసీ ఉద్యోగులారా రాజ్యాంగ రక్షణ, భవిష్యత్ బీసీ సమాజా పరిరక్షణ కొరకు బీసీ ఉద్యోగ సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని, ఎస్సీ/ఎస్టీ ల ను ఆదర్శం గా తీసుకొని ,సామాజిక స్ఫూహా తో పని చేయాలని తిరిగి సమాజానికి పే బ్యాక్ చేయ లని మన ఓటు మనమే వేసుకొని మన పాలన మనమే చేసుకోవడమే మన సమస్యలకు పరిష్కారం అన్నారు

## అంబేద్కర్ ఒక చరిత్ర కాదు...
# నేటి వాస్తవానికి ప్రతీక



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 7): దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజన, బహుజనులు తలేత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆ ధైర్యం పేరే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎనికేపల్లి కూడలిలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లతో కలిసి భారత రత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....అంబేద్కర్ ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు.

విద్యా, ఉద్యోగాలు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబేద్కర్ అన్నారు.వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నేపల్లి చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మన వికారాబాద్ కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు.

విద్యా, ఉద్యోగాలు, రాజకీయ, సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ, ప్రజాప్రతినిధులు అవుతున్నామంటే అంటే దానికి కారణం అంబేద్కర్ అని పేర్కొన్నారు.తాను పడిన కష్టాలు, తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చారని స్పీకర్ తెలిపారు. అంబేద్కర్ సన్మార్గాన్ని చూపించారని, అట్టి దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాలని స్పీకర్ సూచించారు.పూరి గుడిసెలో, దళిత వాడలలో, గిరిజన గూడేలలో వుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నరంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అన్నారు.

నేను శాసనసభ స్పీకర్ అయింది అంటే అంబెద్కర్ కల్పించిన రిజర్వేషన్ల బిక్షనే అన్నారు.


THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES UNDER THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("SEBI ICDR REGULATIONS"). INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF BSE LIMITED ("BSE") AND NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED ("NSE") (TOGETHER, THE "STOCK EXCHANGES") IN COMPLIANCE WITH CHAPTER II OF THE SEBI ICDR REGULATIONS. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.

**PUBLIC ANNOUNCEMENT**

(Please scan this QR Code to view the DRHP)

MOURI TECH®

# MOURI TECH LIMITED

Our Company was incorporated on December 19, 2005, at Hyderabad, Andhra Pradesh, India as 'MOURI Soft Solutions Private Limited', a private limited company under the Companies Act, 1956, pursuant to a certificate of incorporation issued by the Assistant Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Our Board further approved the change in the name of our Company from 'MOURI Soft Solutions Private Limited' to 'MOURI Tech Private Limited' by their resolution dated January 4, 2012, which was thereafter approved by the Shareholders through their special resolution dated January 25, 2012 and a fresh certificate of incorporation, under the Companies Act, 1956, was issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad on January 31, 2012. Thereafter our Company was converted to a public limited company pursuant to a special resolution passed by the Shareholders of our Company on June 6, 2024 and the name of our Company was changed to 'MOURI Tech Limited' and a fresh certificate of incorporation consequent upon conversion to a public limited company dated July 4, 2024 was issued by the Central Processing Centre, Manesar. For details of changes in our name and the Registered Office, see ***"History and Certain Corporate Matters – Brief history of our Company"*** and ***"History and Certain Corporate Matters – Changes in the registered office of our Company"*** on page 253 of the draft red herring prospectus dated May 5, 2025 filed by the Company with Securities and Exchange Board of India, and the Stock Exchanges (the "**DRHP**" or the "**Draft Red Herring Prospectus**").

**Registered Office:** 6-3-83, 3rd floor, Loukya Towers, Mallampet Road, Bachupally, Hyderabad 500 090, Telangana, India. **Corporate Office:** Vaishnavi's Iconic, SY No. 62, Unit 1A, 1st floor and Unit 4A, 4th floor, Madhapur, Hyderabad 500 081, Telangana, India. **Contact Person:** Chiranjeevi Raju Dharma, Company Secretary and Compliance Officer; **Telephone:** 040-67254104; **E-mail:** cs@mouritech.com; **Website:** www.mouritech.com; **Corporate Identity Number:** U72200TG2005PLC048486

## OUR PROMOTERS: ANIL REDDY YERRAMREDDY AND SUJAI PATURU

**INITIAL PUBLIC OFFERING OF [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH ("EQUITY SHARES") OF MOURI TECH LIMITED ("COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹ [●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ [●] PER EQUITY SHARE) (THE "OFFER PRICE") AGGREGATING UP TO ₹ 15,000 MILLION, COMPRISING A FRESH ISSUE OF [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH, AGGREGATING UP TO ₹ 2,500 MILLION ("FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH (THE "OFFERED SHARES") AGGREGATING UP TO ₹ 12,500 MILLION, COMPRISING [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH BY SUJAI PATURU AGGREGATING UP TO ₹ 7,263 MILLION, [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH BY ANIL REDDY YERRAMREDDY AGGREGATING UP TO ₹ 3,706 MILLION AND [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH BY SRINIVASU RAO SANDAKA AGGREGATING UP TO ₹ 1,531 MILLION (COLLECTIVELY, THE "SELLING SHAREHOLDERS") AND SUCH EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH OFFERED BY THE SELLING SHAREHOLDERS ("OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER"). THE OFFER WILL CONSTITUTE [●]% OF OUR POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL. OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER A PRE-IPO PLACEMENT AS MAY BE PERMITTED UNDER THE APPLICABLE LAW, AGGREGATING UP TO ₹ 500 MILLION PRIOR TO FILING OF THE RED HERRING PROSPECTUS WITH THE ROC ("PRE-IPO PLACEMENT"). THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, SHALL NOT EXCEED 20% OF THE SIZE OF THE FRESH ISSUE.**

**IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE FRESH ISSUE SIZE WILL BE REDUCED TO THE EXTENT OF SUCH PRE-IPO PLACEMENT, SUBJECT TO THE OFFER COMPLYING WITH RULE 19(2)(B) OF THE SECURITIES CONTRACTS (REGULATION) RULES, 1957, AS AMENDED ("SCRR"). PRIOR TO THE COMPLETION OF THE OFFER, OUR COMPANY SHALL APPROPRIATELY INTIMATE THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT, PRIOR TO ALLOTMENT PURSUANT TO THE PRE-IPO PLACEMENT, THAT THERE IS NO GUARANTEE THAT OUR COMPANY MAY PROCEED WITH THE OFFER OR THE OFFER MAY BE SUCCESSFUL AND WILL RESULT IN LISTING OF THE EQUITY SHARES ON THE STOCK EXCHANGES. FURTHER, RELEVANT DISCLOSURES IN RELATION TO SUCH INTIMATION TO THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT (IF UNDERTAKEN) SHALL BE APPROPRIATELY MADE IN THE RELEVANT SECTIONS OF THE RED HERRING PROSPECTUS AND PROSPECTUS.**

**THE OFFER INCLUDES A RESERVATION OF [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH, AGGREGATING TO ₹ [●] MILLION (CONSTITUTING [●]% OF THE POST OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY) FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES (THE "EMPLOYEE RESERVATION PORTION"). THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●]% AND [●]%, RESPECTIVELY, OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY. OUR COMPANY IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS, MAY OFFER A DISCOUNT OF UP TO [●]% (EQUIVALENT OF ₹[●] PER EQUITY SHARE) TO THE OFFER PRICE TO ELIGIBLE EMPLOYEES BIDDING UNDER THE EMPLOYEE RESERVATION PORTION ("EMPLOYEE DISCOUNT").**

**THE FACE VALUE OF EQUITY SHARES IS ₹ 10 EACH. THE OFFER PRICE IS [●] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES. THE PRICE BAND, THE MINIMUM BID LOT SIZE AND THE EMPLOYEE DISCOUNT (IF ANY) WILL BE DECIDED BY OUR COMPANY IN CONSULTATION WITH THE BRLMS AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF [●], AN ENGLISH DAILY NEWSPAPER, [●] EDITIONS OF [●], (A HINDI DAILY NEWSPAPER) AND ALL EDITIONS OF [●], (A TELUGU DAILY NEWSPAPER, TELUGU BEING THE REGIONAL LANGUAGE OF TELANGANA, WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), EACH WITH WIDE CIRCULATION, AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE BID/ OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE STOCK EXCHANGES FOR UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES IN ACCORDANCE WITH THE SEBI ICDR REGULATIONS.**

In case of any revision in the Price Band, the Bid/ Offer Period shall be extended for at least three additional Working Days after revision of the Price Band, subject to the total Bid/Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, strike or similar unforeseen circumstances, our Company in consultation with the BRLMs, for reasons to be recorded in writing, extend the Bid / Offer Period for a minimum of one Working Day, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band, and the revised Bid/ Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges by issuing a public notice and also by indicating the change on the websites of the BRLMs and at the terminals of the Members of the Syndicate and by intimation to Self-Certified Syndicate Banks ("SCSBs") Designated Intermediaries and the Sponsor Bank(s), as applicable.

The Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (the "**SCRR**"), read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process and in accordance with Regulation 6(1) of the SEBI ICDR Regulations wherein not more than 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**") and such portion, (the "**QIB Portion**"), provided that our Company in consultation with the BRLMs may allocate up to 60% of the QIB Portion to Anchor Investors and the basis of such allocation will be on a discretionary basis, in consultation with the BRLMs, in accordance with the SEBI ICDR Regulations (the "**Anchor Investor Portion**"), of which one-third shall be reserved for domestic Mutual Funds, subject to valid Bids being received from the domestic Mutual Funds at or above the price at which allocation is made to Anchor Investors ("**Anchor Investor Allocation Price**"). In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares of face value ₹10 each shall be added to the QIB Portion (other than the Anchor Investor Portion) (the "**Net QIB Portion**"). Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to Mutual Funds only, subject to valid Bids being received at or above the Offer Price, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIBs (other than Anchor Investors), including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. Further, up to [●] Equity Shares of face value ₹10 each aggregating to ₹ [●] million will be available for allocation to Eligible Employees, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 15% of the Net Offer shall be available for allocation to Non-Institutional Investors ("**Non-Institutional Category**") of which one-third of the Non-Institutional Category shall be available for allocation to Bidders with an application size of more than ₹ 0.20 million and up to ₹ 1.00 million and two-thirds of the Non-Institutional Category shall be available for allocation to Bidders with an application size of more than ₹ 1.00 million and under-subscription in either of these two sub-categories of the Non-Institutional Category may be allocated to Bidders in the other sub-category of the Non-Institutional Category in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Investors ("**Retail Category**"), in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. All potential Bidders (except Anchor Investors) shall mandatorily participate in this Offer only through the Application Supported by Blocked Amount ("**ASBA**") process and shall provide details of their respective bank account (including UPI ID (defined hereinafter) in case of UPI Bidders (defined hereinafter) in which the Bid Amount will be blocked by the Self Certified Syndicate Banks ("**SCSBs**") or pursuant to the UPI Mechanism, as the case may be. Anchor Investors are not permitted to participate in the Anchor Investor Portion through the ASBA process. Further, Equity Shares of face value ₹10 each will be allocated on a proportionate basis to Eligible Employees , subject to valid Bids received from them at or above the Offer Price. For details, see ***"Offer Procedure"*** on page 585 of the DRHP.

This public announcement is made in compliance with the provisions of Regulation 26(2) of the SEBI ICDR Regulations to inform the public that our Company is proposing to undertake, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares pursuant to the Offer and has filed the DRHP dated May 5, 2025 with SEBI and the Stock Exchanges on May 6, 2025.

Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI shall be made available to the public for comments, if any, for a period of at least 21 days, from the date of publication of this public announcement, in accordance with Regulation 26(2) of the SEBI ICDR Regulations, by hosting it on the websites of SEBI at www.sebi.gov.in, on the websites of the Stock Exchanges i.e., BSE at www.bseindia.com, NSE at www.nseindia.com,where the equity shares are proposed to be listed and on the website of the Company at www.mouritech.com and the websites of the book running lead managers to the Offer, i.e., Nuvama Wealth Management Limited at www.nuvama.com, ICICI Securities Limited at www.icicisecurities.com and JM Financial Limited at www.jmfl.com. Our Company hereby invites the public to give comments on the DRHP filed with SEBI and the Stock Exchanges with respect to disclosures made in the DRHP. The public is requested to send a copy of their comments to SEBI and/or to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs at their respective addresses mentioned herein. All comments must be received by SEBI and/or the Company and/or the BRLMs and/or the Company Secretary and Compliance Officer of our Company in relation to the Offer on or before 5:00 p.m. on the 21st day from the date of publication of this public announcement in accordance with Regulation 26(2) of the SEBI ICDR Regulations.

Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in this Offer unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in this Offer. For taking an investment decision, investors must rely on their own examination of the Issuer and the Offer, including the risks involved. The Equity Shares have not been recommended or approved by SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Draft Red Herring Prospectus. Specific attention of the investors is invited to ***"Risk Factors"*** on page 41 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be made after the red herring prospectus ("**RHP**") has been filed with the RoC and must be made solely on the basis of such RHP, as there may be material changes in the RHP from the DRHP. The Equity Shares, when offered, through the RHP, are proposed to be listed on the Stock Exchanges.

The liability of the members of our Company is limited by shares. For details of the main objects of our Company as contained in its memorandum of association, see ***'History and Certain Corporate Matters'*** on page 253 of the DRHP.

For details of the share capital and capital structure of our Company and the names of the signatories to the memorandum of association and the number of shares of our Company subscribed by them, see ***'Capital Structure'*** on page 106 of the DRHP. The liability of the members of our Company is limited by shares.

| BOOK RUNNING LEAD MANAGERS | | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|---|
| nuvama | ICICI Securities | JM FINANCIAL | MUFG |
| **Nuvama Wealth Management Limited**<br>801- 804, Wing A, Building No 3 Inspire BKC, G Block Bandra Kurla Complex, Bandra East Mumbai 400 051<br>**Telephone**: +91 22 4009 4400<br>**Email:** MouriTech@nuvama.com<br>**Investorgrievanceemail:** customerservice.mb@nuvama.com<br>**Website:** www.nuvama.com<br>**Contact Person:** Lokesh Shah<br>**SEBI Registration No.:** INM000013004 | **ICICI Securities Limited**<br>ICICI Venture House, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai – 400 025, Maharashtra, India<br>**Telephone:** +91 22 6807 7100<br>**Email:** mouritech.ipo@icicisecurities.com<br>**Investorgrievanceemail:** customercare@icicisecurities.com<br>**Website:** www.icicisecurities.com<br>**Contact Person:** Ramesh Vaswana/ Namrata Ravasia<br>**SEBI Registration No.:** INM000011179 | **JM Financial Limited**<br>7th Floor, Cnergy<br>Appasaheb Marathe Marg, Prabhadevi Mumbai 400 025 Maharashtra, India<br>**Tel:** +91 22 6630 3030<br>**E-mail:** mouritech.ipo@jmfl.com<br>**Investor grievance e-mail:** grievance.ibd@jmfl.com<br>**Website:** www.jmfl.com<br>**Contact Person:** Prachee Dhuri<br>**SEBI Registration No.:** INM000010361 | **MUFG Intime India Private Limited**<br>***(formerly known as Link Intime India Private Limited)***<br>C-101, 1st Floor, 247 Park, Lal Bahadur Shastri Marg, Vikhroli West Mumbai 400 083 Maharashtra, India<br>**Telephone:** +91 810 811 4949<br>**E-mail:** mouritech.ipo@in.mpms.mufg.com<br>**Investor grievance e-mail:** mouritech.ipo@in.mpms.mufg.com<br>**Website:** https://in.mpms.mufg.com/<br>**Contact Person:** Shanti Gopalkrishnan<br>**SEBI Registration No.:** INR000004058 |

**COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER**
**Chiranjeevi Raju Dharma, MOURI TECH LIMITED**
Vaishnavi's Iconic, SY No. 62, Unit 1A, 1st floor and Unit 4A, 4th floor, Madhapur, Hyderabad 500 081, Telangana, India. **Telephone:** 040-67254104; **E-mail:** cs@mouritech.com; **Website:** www.mouritech.com

*All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.*

For **MOURI TECH LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Chiranjeevi Raju Dharma
Company Secretary and Compliance Officer

Place : Hyderabad
Date : May 7, 2025

**MOURI TECH LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offer of its Equity Shares and has filed the DRHP dated May 5, 2025 with SEBI and with the Stock Exchanges. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, on the websites of the Stock Exchanges i.e., BSE at www.bseindia.com, NSE at www.nseindia.com, on the websites of the BRLMs, i.e. Nuvama Wealth Management Limited at www.nuvama.com, ICICI Securities Limited at www.icicisecurities.com and JM Financial Limited at www.jmfl.com and on the website of our Company at www.mouritech.com. Potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see the section titled "***Risk Factors***" on page 41 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI for making any investment decision.

The Equity Shares offered in the Offer have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the "**U.S. Securities Act**") or any state securities laws in the United States, and unless so registered may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws. Accordingly, such Equity Shares are being offered and sold outside of the United States in offshore transactions in reliance on Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdiction where those offers and sales occur.

CONCEPT

# సంపాదకీయం




editpage@suryaa.com


## ఐక్యరాజ్యసమితిలో పాక్ కి చుక్కెదురు!

2025 ఏప్రిల్ 22న, జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రవాద దాడి లో 28 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) మొదట బాధ్యత వహించినట్లు ప్రకటించింది, కానీ తరువాత దానిని వెనక్కి తీసుకుంది. దాడిలో ప్రధానంగా హిందూ పర్యాటకులను లక్ష్యంగా చేసారు. దాడికి పాల్ప డిన ఉగ్రవాదులు పాకిస్తాన్కు చెందినవారని భారత ప్రభుత్వం ఆరోపించింది.

పహల్గాం దాడికి ప్రతిగా, భారత ప్రభుత్వం 2025 మే 7న "ఆపరేషన్ సిందూర్"ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్లో, భారత సైన్యం పాకిస్తాన్ మరి యు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యంగా దాడులు నిర్వహించింది. భారత ప్రభుత్వం ప్రకారం, ఈ దాడులు ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసాయి, పాకిస్తాన్ సైనిక స్థావరాలను కాదు. పాకిస్తాన్ ఈ దాడులను "యుద్ధ చర్య"గా పేర్కొంది మరియు ప్రతీకార చర్యలు తీసుకుంటామని ప్రకటించింది.

ఈ తాజా పరిణామాల నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటో నియో గుటెర్రెస్ భారతదేశం మరియు పాకిస్తాన్ను సంయమనం పాటించాలని కోరారు. అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా అమెరికా, ఇరాన్ వంటి దేశాలు కూడా ఇరు దేశాలను శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించాయి. అలాగే పాక్ వైపు మద్దతు ఇవ్వడానికి కూడా తిరస్కరించింది.

పాకిస్తాన్కు ఐక్యరాజ్యసమితి మద్దతు లేకపోవడానికి కారణాలు గమనిస్తే పాకిస్తాన్ ఉగ్రవాద మద్దతు దేశంగా ఉండటం,అది అంతర్జాతీయ ఒప్పందాల ఉల్లంఘన కావడం,భారతదేశం ప్రపంచంలో నైతికంగా బలమైన దేశంగా ఉండటం ముఖ్యమైనవిగా కనిపిస్తాయి. పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు, ముఖ్యంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి సంస్థలు, భారతదేశంలో ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నాయి. ఈ సంస్థలు పాకిస్తాన్లో శరణార్థ స్థావ రాలు కలిగి ఉన్నాయని ఆధారాలు ఉన్నాయి. పాకిస్తాన్, ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ద్వారా, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోంది. భారతదేశం, పహల్గాం దాడిలో నిర్దోషులపై జరిగిన హింసకు ప్రతిగా, ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసిందని పేర్కొంది. ఇది అంతర్జాతీయ సమాజంలో భారతదేశానికి మద్దతు కలిగించింది.

1947లో భారత ఉపఖండ విభజన తర్వాత కాశ్మీర్ అంశం మొదటిసారిగా ఐక్య రాజ్యసమితి ముందుకు వెళ్లింది. భారతదేశం సమస్యను అంతర్జాతీయం గా పరిష్కరించాలనే నమ్మకంతో వెళ్లగా, పాకిస్తాన్ అనేది హింసాత్మక చర్యలతో కాశ్మీర్లోకి చొచ్చుకుపోయింది. అప్పటి నుంచి ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ విషయాన్ని ద్వైపాక్షిక అంశంగా పరిగణించింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 నుండి భారత దేశ విదేశాంగ వ్యూహాన్ని బలంగా రూపొందించారు. పశ్చిమ దేశాలు, మధ్య ఆసియా, అరబ్ దేశాలు, అమెరికా, ఆసియాన్ దేశాల వరకు భారత వ్యాపార, వ్యూహాత్మక సంబంధాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల ముందూ, పాక్ పట్ల మోదీ ప్రభుత్వం విజయవంతంగా తర్కాన్ని సమర్పించగలగడం సాధ్యపడింది. ఒక దేశంపై ముప్పు వచ్చినపుడు ఆ దేశానికి న్యాయబద్ధంగా రక్షణ చర్యలు చేపట్టే హక్కు ఉందని ఐక్యరాజ్యసమితి చార్టర్లో ఉంది. భారతదేశం ఈ నిబంధనను ఆధారంగా తీసుకొని 'ఆపరేషన్ సిందూర్'ను స్వీయరక్షణ చర్యగా సమర్థించింది.

సాధారణంగా పాక్కు మద్దతుగా ఉండే చైనా, ఈసారి మౌనంగా ఉండటం గమనార్హం. ఇది చైనా కూడా భారత్ వైఖరిని నిరాకరించలేదని సంకేతంగా భావించవచ్చు. అంతేకాదు, బ్రిక్స్ సమావేశంలో భారతదేశం ఉగ్రవాదంపై తీసుకున్న దృఢంగా చర్చను చైనా అంగీకరించడమే ఇందుకు నిదర్శనం.

ఇమ్రాన్ ఖాన్ నిర్బంధం, ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ ద్రవ్య నిధి సహాయం కోసం అనేక షరతులు, ప్రభుత్వ అస్థిరత వల్ల పాకిస్తాన్ అంతర్జాతీయంగా నమ్మకద్రోహ దేశంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు పాకిస్తాన్ పట్ల సంకోచంతో వ్యవహరిస్తున్నాయి.

అమెరికా – భారత్ను వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తోంది. ఇరాన్ – ఉగ్రవాదంపై దృఢ వైఖరితో భారత వైపు మొగ్గు చూపింది. జపాన్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా వంటి దేశాలు కూడా భారత చర్యలను సమర్థించాయి.

హ్యూమన్ రైట్స్ వాచ్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు భారత చర్యలను సమీక్షించినా, ఉగ్రవాదం బలైన ప్రాంతాలలో సాధారణ పౌరుల పట్ల దాడులు జరగలేదని గుర్తించాయి. భారత ప్రభుత్వం తమ చర్యల్లో మానవ హక్కులను రక్షించిందని డిజిటల్ ఆధారాలను విడుదల చేయడం వల్ల ఈ సంస్థలు పాక్షికంగా భారత వైఖరిని అంగీకరించాయి.

ఐక్యరాజ్యసమితి శాంతి మండలిలో పాకిస్తాన్ చర్యలపై అనేక దేశాలు ఆగ్ర హం వ్యక్తం చేశాయి. ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా వంటి దేశాలు పాక్ మద్దతు గా మాట్లాడలేదని రికార్డుల్లో ఉంది. అంతేకాకుండా పాక్ ఉగ్రవాద మద్దతు దారుగా ఐక్యరాజ్యసమితి సభ్యత్వం పునఃసమీక్షించాలన్న వాదనలు వినిపిం చాయి. భారత ప్రభుత్వం తమ చర్యల సరైనతను నిరూపించేందుకు డ్రోన్ వీడియోలు, ఇంటెలిజెన్స్ డేటా, జీపీఎస్ ఆధారిత స్థావరాలు, ఉపగ్రహ చిత్రాల ను ప్రపంచానికి చూపించింది. ఇది ఐక్యరాజ్యసమితి సహా ఇతర సంస్థలను ప్రభావితం చేసింది.

ఈ సందర్భంలో ఐక్యరాజ్యసమితి పాకిస్తాన్కు మద్దతు ఇవ్వకపోవడమంటే, భారతదేశం తన చర్యలను నైతికంగా, చట్టబద్ధంగా నిరూపించుకోవడం వల్లే సాధ్య పడింది. ఇది పాకిస్తాన్ అంతర్జాతీయంగా ఒంటరిగా మిగలడానికి ప్రధాన కారణం. భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న దృఢమైన చర్య లు ప్రపంచ మద్దతు పొందుతున్నాయి. ఈ పరిణామాలు దీర్ఘకాలికంగా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మార్గం వేయవచ్చని అంచనా వేయవచ్చు.

# 'క్యాష్ లెస్ చికిత్స పథకం 2025' ఆరంభం


తేజస్వి
హైదరాబాద్


- రోడ్డు ప్రమాద బాధితులకు ఉపశమనం!
- ఆరోగ్య సంరక్షణకు ఆర్థిక భారం తగ్గించడం ప్రధాన లక్ష్యం
- రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం
- ఇప్పటికే నోటిఫికేషన్ ని విడుదల చేసిన కేంద్ర రహదారుల రవాణా శాఖ
- అత్యవసర చికిత్స సేవలను క్యాష్ లెస్ గా అందించే పథకం

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "క్యాష్లెస్ చికిత్స పథకం 2025" ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు, ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడానికి రూపొందించబడింది. ఈ పథకంలోని ముఖ్య ఉద్దేశం, రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులు వెంటనే చికిత్స పొందగలిగేలా చేయడం. దీనివల్ల వారి ప్రాణాలను కాపాడడం మరియు వారి ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఆర్థిక భారం తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలి. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ. 1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం అందించడానికి వీలు కల్పిస్తూ కేంద్ర రహదారుల రవాణా శాఖ ఒక నోటిఫికేషన్ ని విడుదల చేసింది. అందులోనే అది తక్షణమే అమలైనట్టు కూడా ఉంది.

**పథకం లక్ష్యం :** ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు వైద్య చికిత్సను త్వరగా మరియు ఆర్థిక భారం లేకుండా అందించడం. ఇది రోగి కుటుంబాలపై తీసుకునే ఖర్చులను తక్కువ చేయడానికి మరియు అత్యవసర చికిత్సలు కోసం సమయ పూర్వక వైద్యం అందించడానికి సహాయపడుతుంది. ఈ పథకం రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ప్రాథమిక, శస్త్రచికిత్స, మరియు ఇతర అత్యవసర చికిత్స సేవలను క్యాష్లెస్ గా అందిస్తుంది.

### పథక ముఖ్యాంశాలు

**ప్రపంచ స్థాయి వైద్య సేవలు:**
రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే, బాధితుడిని ఆసుపత్రికి తరలించి, క్యాష్లెస్ వైద్య సేవలు అందిస్తారు.
ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు ఈ పథకంలో భాగస్వామి అవుతాయి, తద్వారా అనేక ఆసుపత్రులు వైద్య సేవలను క్యాష్లెస్ ప్రాథమిక చికిత్సతో అందిస్తాయి.

**ఆర్థిక భారం మేనేజ్మెంట్:**
ప్రభుత్వాలు ఆసుపత్రులకు గాయపడిన బాధితుల చికిత్స కోసం అవసరమైన నిధులు కేటాయిస్తాయి.
ప్రభుత్వ హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ఇందులో భాగంగా పనిచేస్తుంది.

**అంగీకారానికి ముందస్తు జ్ఞానం:**
బాధితులు తమ చికిత్స కోసం ఆసుపత్రిని ఎంచుకోవడానికి ముందు, క్యాష్లెస్ చికిత్స పథకం ద్వారా సేవలు పొందడాన్ని సురక్షితంగా ఎంపిక చేసుకోవడానికి ఆసుపత్రులు బాధితులకు పూర్తి సమాచారం అందిస్తాయి.

**గత విధానాలు –వాటి వైఫల్యాలు**
భారతదేశంలో రోడ్డు ప్రమాదాల బాధితులకు వైద్య చికిత్స అందించడానికి గతంలో ఉన్న పథకాలు, సాంకేతిక పరంగా సరైనవే




కాని, అమలు లోపాల వల్ల వైఫల్యం పాలయ్యాయి. బహుశా చాలా ప్రాంతాలలో, అసాధ్యం అవ్వడం వల్ల ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారు, వైద్య ఖర్చులు చెల్లించలేకపోయారు. రోడ్డు ప్రమాదాల సందర్భంలో, ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం ఉండకపోవడం కూడా పెద్ద సమస్యగా మారింది.

### ప్రధాన వైఫల్యాలు

**ముందస్తు చెల్లింపు అవసరం:**
వైద్య సేవలు ప్రారంభించడానికి ముందస్తు డిపాజిట్ అవసరం ఉండటం. ప్రజలు ఈ ముందస్తు చెల్లింపులు చేయలేకపోయిన కారణంగా, సమయానికి వైద్య సేవలు అందించడం సాధ్యం కాలేదు.

**ప్రైవేట్ ఆసుపత్రులు:**
గత విధానాల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం లేకపోవడం, మరియు వారికి సంబంధించి సరైన మార్గదర్శకాలు లేకపోవడం.

**సమయం పట్టడం:**
రోడ్డు ప్రమాదం జరిగిన తరువాత, వైద్య సేవలు తక్షణంగా అందించడం సాధ్యం కాలేదు.
అంబులెన్స్ సేవల ఆలస్యం, శస్త్రచికిత్స ఆలస్యం.
క్యాష్లెస్ చికిత్స పథకం 2025: విజయవంతమైన అమలుకు కీలక చర్యలు

**1. ప్రభుత్వరంగం మరియు ప్రైవేట్ రంగం సహకారం:**
ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలి. ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ప్రైవేట్ ఆసుపత్రులు ఈ పథకంలో భాగస్వాములుగా ఉండి, వారు సమర్థవంతమైన వైద్య సేవలను అందించాలి.

**2. రహదారి భద్రత మరియు అవగాహన కార్యక్రమాలు:**
భారతదేశంలో రహదారి భద్రత పట్ల అవగాహన పెంచడం ముఖ్యం. రోడ్డు ప్రమాదాలు అవగాహన లోపం వల్ల తరచూ జరుగుతుంటాయి. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత సాధనాలపై అవగాహన పెంచడం అవసరం.

**3. ఆర్థిక నిధుల సమర్థవంతమైన వినియోగం:**
ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఆసుపత్రులు నిధులను సమర్థవంతంగా ఉపయోగించాలి. ఆరోగ్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని ఇన్ఫ్రాస్ట్రక్చర్, అంబులెన్స్ సర్వీసుల కోసం సరైన నిధులు కేటాయించడం.

**4. ప్రజల అవగాహన మరియు డిజిటల్ రిజిస్ట్రేషన్:**
ప్రజలు ఈ పథకం గురించి అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఈ పథకం గురించి తెలియజెప్పడం ముఖ్యమైనది.

**5. సాంకేతిక సహాయం:**
పథకంలో భాగస్వామ్య ఆసుపత్రులు, అంబులెన్స్ సర్వీసుల కోసం డిజిటల్ రిజిస్ట్రేషన్, ఆన్లైన్ చెల్లింపులు, మరియు వైద్య సేవలకు డిజిటల్ ప్లాట్ఫారమ్లు అవసరం. ఈ సాంకేతిక పరిజ్ఞానం సరిగా అమలు చేస్తే, పథకం మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది.

**6. ప్రభుత్వ బాధ్యతలు:**
ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని బాధ్యతలు తీసుకోవాలి. ప్రణాళికలు, నిర్వాహణ, మరియు మానిటరింగ్ సరైన రీతిలో జరగాలి. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ పథకాన్ని పర్యవేక్షించడం అవసరం.

**నిర్ణయాత్మక దిశ:**
క్యాష్లెస్ చికిత్స పథకం 2025 రోడ్డు ప్రమాద బాధితుల కోసం చరిత్రాత్మక మార్పును తీసుకురావడానికి సహాయపడుతుంది. ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగిన సత్వర వైద్య సేవలు పొందుతాయి. ఇది సామాన్య ప్రజల ఆరోగ్య సంరక్షణకు కష్టాలను దూరం చేస్తుంది, మరియు దేశంలో ప్రజల మధ్య ఆరోగ్య సంబంధిత అవగాహనను పెంచుతుంది.

# స్టార్టప్ ఇండియా ఎందుకు విఫలమవుతోంది




- యువత స్వయం ఉపాధి చూసుకోవాలి అంటూ విపరీత ప్రచారం
- అయితే ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం కరువు
- ప్రభుత్వ చొరవతో ఏర్పడిన స్టార్టప్ లు ఏడాది కి ముందే 99 శాతం మూత?
- మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమే కారణం
- విభిన్న ఆలోచనలు, బృంద సంఘర్షణలు అసమర్థనాయకత్వాలు మరో కారణం


డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912


భారతదేశంలో అధిక శాతం మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు, ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఓ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలి అని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిది అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం ఉండదు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థల లో భారతదేశం అగ్రగామి గా ఉండేది, ప్రతి సంవత్సరం వేలాది కొత్త ఆలోచ నలతో, వెంచర్లు, ప్రణాళికలు ఉద్భవిస్తున్నాయి. స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ చొరవతో ప్రోత్సహించ బడిన సహాయక వాతావరణం ఉన్నప్పటికీ, అద్భుతమైన సంఖ్యలో స్టార్టప్లు ఒకటిరెండు సంవత్సరాలకు మించి మనుగడ సాగించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. దాదాపు 80-90% భారతీయ స్టార్టప్లు మొదటి ఐదు సంవత్సరాలలోపు మూసివేయబడుతున్నాయని. ఎనిమిది శాతం మాత్రమే దశాబ్దం దాటి మనుగడ సాగిస్తున్నాయి అని పరిశ్రమ డేటా వెల్లడిస్తుంది. ఈ వైఫల్యాల మూల కారణాలపై ఇటీవల లోతైన పరిశోధన క్లిష్టమైన సర్వే, నిజ నిర్ధారణ కమిటీలు, నిర్లక్ష్యం చేయబడిన ప్రాథమికాలను వెల్లడిస్తుంది. ఉత్పత్తి మార్కెట్ ఫిట్ లేకపోవడం, అనేక స్టార్టప్లు తమ సమర్పణలను నిజమైన మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమవుతాయి. వినూత్న ఆలోచనలు తరచుగా తమ సమయానికి చాలా ముందుండటం లేదా లక్ష్య జనాభాకు అసంబద్ధంగా ఉండటం ద్వారా మార్కును కోల్పోతాయి. పేలవమైన ఆర్థిక ప్రణాళిక, అసమర్థమైన నగదు ప్రవాహ నిర్వహణ, ప్రారంభ దశ ఆదాయ అంచనాలలో అతిగా చూపించడం, ఆశావాదం స్థిరమైన కార్యకలాపా లకు దారితీస్తాయి. అసమర్థ నాయకత్వం, కోర్ టీంలో సఖ్యత లేకపో వడం, ఆలోచనల్లో సారూప్యత లేకపోవడం, బృంద సంఘర్షణలు, వ్యవస్థాపకులు తరచుగా నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది పడుతు న్నా రు, స్టార్టప్ ప్రధాన భాగాన్ని బలహీన పరుస్తున్నారు. తగినంత నిధులు లేకపోవడం లేదా తప్పుదారి పట్టించడం, స్టార్టప్లు తగినంత మూలధనాన్ని సేకరించడం లేదా నిధులను దుర్వినియోగం చేయడం వలన అకాల స్కేలింగ్ లేదా కార్యాచరణ విచ్ఛిన్నం సంభవిస్తాయి. బలహీనమైన మార్కెటింగ్, కస్టమర్ సముపార్జన వ్యూహాలు, బలమైన బ్రాండింగ్, లక్షిత ప్రచారం లేకుండా, అనేక స్టార్టప్లు పోటీ మార్కెట్లలో పట్టు సాధించడంలో విఫలమవుతాయి. నియంత్రణ, సమ్మతి సవాళ్లు, నిపుణుల మార్గదర్శకత్వం లేకుండా భారతదేశం యొక్క సంక్లిష్టమైన చట్టపరమైన దృశ్యాన్ని నావిగేట్ చేయడం తరచుగా వైఫల్యాలకు దారితీస్తుంది. సాంకేతికత ఉత్పత్తి, అభివృద్ధి సమస్యలు, సాంకేతిక నైపు ణ్యం లేకపోవడం మరియు పేలవమైన స్కేలబిలిటీ తరచుగా ఉత్ప త్తి విశ్వసనీయతను అలాగే వినియోగదారు సంతృప్తిని దెబ్బతీస్తాయి. సరికాని స్కేలింగ్ వ్యూహాలు, స్థిరమైన కార్యాచరణ పునాది లేకుండా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా స్కేలింగ్ చేయడం వల్ల అవకాశాలు లేదా ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. కస్టమర్ ఫీడ్బ్యాక్ను నిర్లక్ష్యం చేయడం, వినియోగదారు ఇన్పుట్ను విస్మరించడం, ఫీడ్బ్యాక్ ఆధారంగా పునరావృతం చేయడంలో విఫలమవడం నిష్క్రమణ మరియు గందరగోళానికి దారితీస్తుంది. తీవ్రమైన మార్కెట్ పోటీ, తమను తాము వేరు చేసుకోలేని స్టార్టప్లు బాగా నిధులు సమకూర్చుకున్న లేదా మరింత వినూత్నమైన పోటీదారులకు నష్టపోతాయి. పేలవమైన నియామకం, బృంద నిర్మాణం,బలహీనమైన టీం డైనమిక్స్, అస్పష్టమైన పాత్రలు తక్కు వ ధైర్యం, అసమర్థతకు దారితీస్తాయి. మార్కెట్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేయడం, సమగ్ర పరిశోధన లేకుండా అతిగా సంతృప్త లేదా తక్కువ డిమాండ్ ఉన్న మార్కెట్లలోకి ప్రవేశించడం వల్ల పనితీరు తగ్గడం వలన నిష్క్రమణ జరుగుతుంది. భారతదేశం ఫ్లిప్కార్ట్, జొమాటో పేటీఎం వంటి యునికార్న్ విజయగాథలు ఉన్నప్పటికీ, అధిక వైఫల్య రేటు వాస్తవిక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అమలు నిరంతర మార్కెట్ తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులకు సందేశం స్పష్టంగా ఉంది, ఆవిష్కరణ మార్కెట్ వాస్తవాలపై ఆధారపడి ఉండాలి, బలమైన నాయకత్వం ద్వారా మద్దతు ఇవ్వాలి అలాగే దృఢమైన ఆర్థిక కార్యాచరణ వ్యూహాలపై నిర్మించబడాలి. స్వభావరీత్యా భారతీయులు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడనివారు, స్వార్థపరులు, దురాశపరులు. ఇలాంటి లక్షణాలు కొత్త వెంచర్కు అసురక్షిత వాతావరణాన్ని సృష్టిస్తాయి. వాస్తవానికి బ్యాంకులు, ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి నిధులు పొందడం ఒక సమస్య, ప్రభుత్వ మద్దతు కేవలం ప్రచారం తప్ప ఆచరణలో శూన్యం. కొత్త ఆలోచనలు ప్రోత్సహించడానికి ఎటువంటి వ్యవస్థ లేదు, భారతీయ ప్రజలు కొత్త ఉత్పత్తులను అంగీకరించరు. స్టార్టప్ల వైపు నుండి, ఇందులో పాల్గొన్న వ్యక్తులు వారు అందించే దానికంటే డబ్బుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారు, పని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండదు, పని సంస్కృతి చెత్తగా ఉంటుంది, కంపెనీ పట్ల విధేయత లేదు, వ్యవస్థాపకుడు ఉద్యోగుల పట్ల ఉద్యోగులు యజమాని పట్ల విధేయత చూపరు. క్లుప్తంగా చెప్పాలంటే, భారతదేశానికి మెదడు లేదు, శక్తి లేదు, పర్యావరణం లేదు లేదా కొత్త ఆలోచనలను పెంపొందించడానికి వాటిని లాభదాయక వ్యాపారాలుగా మార్చడానికి డబ్బు లేదు.

# మతం మానవత్వాన్ని నేర్పాలి, మృగత్వాన్ని కాదు

మనిషి మానవత్వాన్ని మరిచి, "నా మతం", "నా కులం", "నా దేవుడు" అనే అహంకారపు గోడలతో తనను తాను ఖైదు చేసుకున్నంతకాలం, ఉగ్రదాడులే కాదు, అంతర్గత కొట్లాటలు, విద్వేషాలు, సంఘర్షణలు కూడా జరుగుతూనే ఉంటాయి. మత గ్రంథాలు విశాల దృక్పథాన్ని బోధిస్తుంటే, వాటిని పాక్షికంగా, మిడిమిడి జ్ఞానంతో అర్థం చేసుకునే వారు మానవత్వాన్ని మరిచి విద్వేష మార్గాన పడతున్నారు. నిజానికి అన్ని మతాల మూలసారం మానవత్వమే. మతాల పేర్లు వేరు కావచ్చు, పద్ధతులు భిన్నంగా ఉండవచ్చు, కానీ వాటి తుది లక్ష్యం శాంతి, ప్రేమ, సమానత్వమే.

పంచభూతాలు %–% భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం %–% ఈ సృష్టిలోని అన్ని జీవరాశులకు ఒకే విధంగా పనిచేస్తున్నప్పుడు, వాటిని సృష్టించిన భగవంతుడు మాత్రం ఎలా వేరు వేరు అవుతాడు?. మనుషులతో పాటు ఈ ప్రకృతిలో హాయిగా జీవిస్తున్న ఇతర జీవులు ఏ మతాన్ని పాటిస్తున్నాయి?, ఏ దేవుడిని పూజిస్తున్నాయి?. పంచభూతాలు కుల, మత, ప్రాంత, దేశాలకు అతీతంగా సమస్త జీవరాశులకు సమానంగా తమ సేవలను అందిస్తున్నాయి. అదే కదా పంచభూతాల నుండి మనుషులు తెలుసుకోవలసిన జీవన సూత్రం, పాటించవలసిన మానవత్వం. పంచభూతాల్లాగా భగవంతుడు కూడా అందరికి ఒక్కడేనన్న సత్యాన్ని అందరూ గ్రహించాలి. ఈ సత్యాన్ని అనుసరించినప్పుడు మనుషుల మధ్య ప్రేమ, సహనత, సహకారం సహజంగా పెరిగి మానవత్వం వికసిస్తుంది.

మతం మత్తులో మానవత్వాన్ని మరిచి మానవ మృగాల్లా తర్ఫీదు పొందిన కొంతమంది ఉగ్రవాదులు, 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీరులోని, పహల్ గ్రామ్ సమీపంలోని బైసారన్ లోయలో పర్యాటకులపై నిర్వహించిన పైశాచిక దాడిని, కేవలం కొంతమంది భారతీయులపై జరిగిన దాడిగా మాత్రమే చూడకూడదు, మొత్తం ప్రపంచ మానవత్వ విలువల పైన జరిగిన అనాగరిక దాడిగా ప్రపంచ



దేశాలన్నీ చూడాలి. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవతావాదులందరూ తప్పక ఖండించాల్సిన అవసరం ఉంది. మనుషులను మానవత్వం లేని మృగాలుగా తయారు చేస్తున్న ఉగ్రవాద సంస్థలను సమర్థవంతంగా గుర్తించి, వాటిని మూలాలతో సహా నిర్మూలించగలిగినప్పుడే ఈ తీవ్రవాదాన్ని అణచివేయడం సాధ్యం. ఇది కేవలం దేశ భద్రతకు మాత్రమే కాదు, మన సార్వభౌమత్వానికి కూడా ఒక పెద్ద సవాల్.

ఈ ఘటనను కులం, మతం, ప్రాంతం అనే కోణాల్లో చూడకూడదు. ఇది అంతర్గతంగా మనలో మనం ఎద్దేవా చేసుకునే సందర్భం కాదు. ఉగ్రవాదం అనేది దేశ ప్రజలందరూ మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యతతో ఎదుర్కోవలసిన సమస్య. ఒక దాడి జరిగాక, కొన్ని రోజుల పాటు వార్తలలో ఆ ఘటన గర్జిస్తుంది. ఆపై అందరూ ఆ ఘటనను మర్చిపోతారు. ఈ పరిస్థితినే ఉగ్రవాదులు ఆశిస్తున్నారు. కానీ మనం మౌనంగా ఉంటే, మన శక్తిని వారికి రుచి చూపించకపోతే, మన భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ప్రతి ఒక్కరు జాగృతం కావాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు నిష్పక్షపాతంగా, విభేదాలు మరచి, సహృదయంతో కలిసికట్టుగా ఈ ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కొని నిర్మూలించవలసిన అవసరం ఉంది. త్వరలోనే మన భారత ప్రభుత్వం ఈ దాడికి బాధ్యులైన ఉగ్రవాదులను, వారికి తర్ఫీదిస్తున్న ఉగ్రవాద సంస్థలను పట్టుకుని, నిర్మూలించి, దేశ భద్రత వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుందని ఆశిద్దాం. మతం ఒక మార్గం మాత్రమే %–% గమ్యం మానవత్వమే.


**ననుబోలు రాజశేఖర్, 8330969808**


**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## మిగులు క్రిప్టో నిల్వలతో కాయిన్ స్విచ్

హైదరాబాద్ : భారతదేశంలో 2 కోట్లకు పైగా వినియోగదారులతో ఉన్న అతిపెద్ద క్రిప్టో ప్లాట్‌ఫామ్ అనగానే ప్రతీ ఒక్కరికీ గుర్తుకు వచ్చేది కాయిన్ స్విచ్. వినియోగదారుల నమ్మకంతో పాటు మిగులు నిల్వలతో కూడా సంచలనం సృష్టిస్తున్న కాయిన్ స్విచ్ కు పెట్టుబడిదారుల రక్షణ ప్రథమ లక్ష్యం. అందుకు అనుగుణంగానే వరుసగా ఐదోసారి కూడా ప్రూఫ్ ఆఫ్ రిజర్వ్స్ (%ుశీ=%) నివేదికను విడుదల చేసింది.

ఇప్పుడు కాయిన్ స్విచ్ దాని కస్టమర్లు కలిగి ఉన్న మొత్తం మొత్తం కంటే ఎక్కువ క్రిప్టో మరియు ఆస్తులను కలిగి ఉందని నివేదిక నిర్ధారిస్తుంది.

మార్చి 31, 2025 నాటికి, కాయిన్ స్విచ్ యొక్క మొత్తం నిల్వలు ₹2,764.20 కోట్లుగా ఉన్నాయి. ₹2,138.64 కోట్ల కస్టమర్ హోల్డింగ్‌లతో పోలిస్తే ₹625.56 కోట్ల మిగులు స్పష్టంగా కన్పిస్తుంది. ఈ మిగులు కంపెనీ యొక్క ఆస్తి మరియు లిక్విడిటీ నిర్వహణను ప్రతిబింబిస్తుంది. ఇది పెద్ద మెట్రోలలోనే కాకుండా దేశవ్యాప్తంగా చిన్న పట్టణాలలో కూడా పెరుగుతున్న పెట్టుబడిదారుల స్థావరానికి భరోసాను అందిస్తుంది.

ఇటీవలి హౌ ఇండియా ఇన్వెస్ట్స్ 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో క్రిప్టోకు నాయకత్వం వహిస్తున్న అగ్రశ్రేణి టైర్-2 నగరాల్లో హైదరాబాద్ స్థానం పొందింది. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని 84% పెట్టుబడిదారుల పోర్ట్ ఫోలియోలు లాభదాయకంగా ఉన్నాయి (డిసెంబర్ 5, 2024 నాటికి), భారతదేశంలో అత్యధిక సక్సెస్ రేట్లలో ఒకటిగా నిలిచాయి. అంతేకాకుండా ఇది వ్యూహాత్మక మరియు నిమగ్నమైన పెట్టుబడిదారుల సంఘాన్ని ప్రతిబింబిస్తోంది.

"నమ్మకంపైనే పూర్తిగా ఆధారపడి అభివృద్ధి చెందుతున్న ఇండస్ట్రీలో, పారదర్శకత అనేది ఆప్షనల్ ఎప్పుడూ కాదు. అది పునాది," అని అన్నారు కాయిన్‌స్విచ్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ శ్రీహరి. ఆయన మాట్లాడుతూ..."ఈ ఐదో ప్రూఫ్ ఆఫ్ రిజర్వ్స్ నిధుల భద్రత మరియు వినియోగదారు రక్షణపై మా రాజీలేని దృష్టిని ప్రతిబింబిస్తుంది. పర్యావరణ వ్యవస్థ పరిణతి చెందుతున్న కొద్దీ, భారతదేశ క్రిప్టో స్థలానికి జవాబుదారీతనం మరియు నమ్మకాన్ని తీసుకురావడంలో మేము ఉదాహరణగా ముందుంటాము." అని అన్నారు ఆయన.

### ఐటీసీ డెర్మాఫిక్ విడుదల చేసిన
## డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్




పలు సంవత్సరాలుగా, భారతీయ మహిళలు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన చర్మ సంరక్షణ పరిష్కారాలపైనే ఆధారపడుతూ వచ్చారు- అవి ఎప్పుడూ తమ ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఉండవు. నేడు, ఐటీసీ డెర్మాఫిక్ డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ నాలెడ్జ్ సెంటర్ (%ణ×ాఖజ%) ప్రారంభించడం ద్వారా చర్మ సంరక్షణ విధానాన్ని పూర్తిగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఇది భారతీయ చర్మ ఆరోగ్యం ప్రత్యేకత, దాని సంరక్షణను పరిష్కరించేందుకు అనుకూలీకరించిన పరిష్కారాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించేందుకు, తెలియజేసేందుకు మరియు అవగాహనను పెంపొందించేందుకు అంకితమై ఉంటుంది. ఇందులో భాగంగా...తన ప్రయత్నంగా, ఇండియన్ స్కిన్ ప్రత్యేకతను అధ్యయనం చేసేందుకు బ్రాండ్ వినూత్నమైన డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్ను కాంటార్ సహకారంతో ఒక సమీక్షను నిర్వహించింది.భారతీయ చర్మం ప్రత్యేకమైనది. ఇతర జాతుల ప్రజలతో పోల్చితే విభిన్నంగా ఉంటుంది- డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్ భారతీయ చర్మానికి సంబంధించిన వాస్తవాలను వెలికితీసింది. భారతీయ చర్మానికి సంబంధించిన ప్రత్యేక ఆందోళనలకు ప్రత్యేకమైన పరిష్కారాలు, ఆవిష్కరణలు ఎలా అవసరమో విలువైన అభిప్రాయాలను, సూచనలను అందిస్తుంది. నాలెడ్జ్ సెంటర్, ఇండియన్ స్కిన్ హెల్త్ నివేదిక కలిసి భారతదేశ చర్మ సంరక్షణ ప్రయాణంలో ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి- భారతీయుల చర్మాన్ని శాస్త్రీయ పరిశోధన, వినియోగదారుల దృష్టి కేంద్రానికి తీసుకువచ్చే లక్ష్యాన్ని ఇది కలిగి ఉంది. ఐటీసీ లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి మాట్లాడుతూ, "భారతీయుల చర్మం ప్రత్యేకమైనది. వాటికి అనుకూలీకరించిన పరిష్కారాలు అవసరం. డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించడం ద్వారా, భారతీయుల చర్మం విభిన్న లక్షణాలపై అవగాహనను, జాగృతికి పెంపొందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ చొరవ ద్వారా, ఐటీసీ డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్ భారతీయ వినియోగదారుల నుంచి విలువైన అభిప్రాయాలను తీసుకుంటుంది. ఇది భారతీయుల చర్మం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన చర్మ సంరక్షణ పరిష్కారాల అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఐటీసీ డెర్మాఫిక్ ఎల్లప్పుడూ అధునాతన ఆవిష్కరణలపై దృష్టి సారిస్తోంది. భారతీయుల చర్మంపై పరీక్షించిన విభిన్న ఉత్పత్తులను అందిస్తోంది. ఈ ప్రయత్నం భారతీయ వినియోగదారులకు వారి చర్మం కోసం సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకునేందుకు, జ్ఞానం మరియు పరిష్కారాలతో సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు" అని వివరించారు.

## బుకింగ్స్ తిరిగి ప్రారంభించిన లెక్సస్ ఇండియా




బెంగళూరు : భారతీయ ఆటోమొబైల్ రంగంలో మంచి నమ్మకమైన బ్రాండ్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది లెక్సస్ ఇండియా. అద్భుతమైన డిజైన్, ఆకట్టుకునే ప్రీమియం మోడల్స్ తో ఉండే లెక్సస్ కార్లకు ఇండియాలో మంచి డిమాండ్ ఉంది. అయితే లెక్సస్ లో చాలా పాపులర్ మోడల్ లెక్సస్ ఇండియా 350 హెచ్ . ఇప్పుడు ఈ మోడల్ బుకింగ్స్ ను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి ంది లెక్సస్ ఇండియా. లెక్సస్ ఇండియా యొక్క లెక్సస్ ఇండియా 350 హెచ్ మోడల్.. ప్రారంభమైన దగ్గరనుంచి దేశవ్యాప్తంగా లగ్జరీ కార్ల ఔత్సాహికులను ఆకర్షించింది. ఎంతో జాగ్రత్తగా రూపొందించబడిన ఈ అద్భుతమైన మోడల్ అల్ట్రా-లగ్జరీ మొబిలిటీ విభాగాన్ని సరికొత్తగా పునర్నిర్వచించింది.

ఈ సందర్భంగా లెక్సస్ ఇండియా అధ్యక్షుడు శ్రీ హికారు ఇకేచి గారు మాట్లాడుతూ, లెక్సస్ ఇండియా 350 హెచ్ పై ఎంతో ప్రేమ చూపిస్తున్న మా అతిథులకు మేము నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. లెక్సస్ ఇండియాలో, మా అతిథుల ఆకాంక్షలు మరియు సాంప్రదాయానికి మించిన అనుభవాల అందించేలా మేము అన్నివేళలా మేము ముందుకు సాగుతున్నాము. లెక్సస్ ఇండియా 350 హెచ్ బుకింగ్‌లను తిరిగి తెరవడం కేవలం డిమాండ్‌కు ప్రతిస్పందన మాత్రమే కాదు, సాటిలేని లగ్జరీ, ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతను అందించాలనే మా వాగ్దానాన్ని పునరుద్ఘాటించడం. గంభీరమైన లెక్సస్ ఇండియా 350 హెచ్ ప్రత్యేక చక్కదనాన్ని అనుభవించడానికి మా అతిథులను తిరిగి స్వాగతించడానికి మేము ఎదురుచూస్తున్నాము." అని అన్నారు.

### గ్రాన్యూల్స్ ఇండియాకు
## ఎకోవాడిస్ అసెస్ మెంట్ గోల్డ్ రేటింగ్

హైదరాబాద్ : స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన ఆరోగ్య సంరక్షణకు కట్టుబడి ఉన్న నిలువుగా ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ అయిన గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ , దాని ప్రారంభ కార్పొరేట్-స్థాయి అంచనాలో ఎకోవాడిస్ ద్వారా గోల్డ్ రేటింగ్ను పొందింది. ఇది కంపెనీని ప్రపంచవ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో అంచనా వేసిన అన్ని కంపెనీలలో టాప్ 5%లో 97వ శాతంలో ఉంచుతుంది.పర్యావరణం, శ్రమ %ు% మానవ హక్కులు, నీతి మరియు స్థిరమైన సేకరణపై కంపెనీలను అంచనా వేసే వ్యాపార స్థిరత్వ రేటింగ్ల యొక్క ప్రపంచంలోని విశ్వసనీయ ప్రొవైడర్లలో ఎకోవాడిస్ ఒకటి. ఈ గుర్తింపు గ్రాన్యూల్స్ యొక్క బలమైన స్థిరత్వ పద్ధతులు మరియు దాని వ్యాపార కార్యకలాపాలలో పారదర్శకతను ధృవీకరిస్తుంది.

"ఈ గోల్డ్ రేటింగ్ ఒక గుర్తింపు కంటే ఎక్కువ - ఇది మన పురోగతికి గుండె వద్ద స్థిరత్వాన్ని ఉంచడం ద్వారా భిన్నంగా వృద్ధి చెందాలని మనం ఎంచుకుంటున్నామని గుర్తు చేస్తుంది" అని గ్రాన్యూల్స్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి అన్నారు. "ఇది గర్వించదగ్గ క్షణం, అలాగే మనం మరింత స్థితిస్థాపకంగా మరియు బాధ్యతాయుతమైన భవిష్యత్తును నిర్మించేటప్పుడు బార్ను పెంచడం కొనసాగించాల్సిన బాధ్యత కూడా ఉంది." అన్నారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రియాంక చిగురుపాటి మ్లాడుతూ : "మా కస్టమర్లు మరియు సరఫరాదారుల విశ్వాసం మరియు భాగస్వామ్యాన్ని మేము ఎంతో విలువైనదిగా భావిస్తాము. ఈ మైలురాయి ఉమ్మడి విజయం - మనం 'వన్ ప్లానెట్, వన్ పర్పస్'తో కలిసి పనిచేసినప్పుడు సాధ్యమయ్యే దానికి నిదర్శనం." అన్నారు

# స్థిరంగా సాగిన స్టాక్ మార్కెట్లు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జటిలం చేయకపోవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్- పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి.

పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల (క్రితం ముగింపు 80,641.07) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్ఫార్మా, ఐటీసీ, రిలయన్స్, హెచ్సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

పాక్ స్టాక్ మార్కెట్ కుదేల్

మరోవైపు మన భద్రతా బలగాలు చేపట్టిన దాడుల కారణంగా పాక్ స్టాక్ మార్కెట్ కుదేలైంది. పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఇండెక్స్ కరాచీ- 100 ఆరంభంలో దాదాపు 6 శాతం నష్టంతో 6,272 పాయింట్లు పతనమైంది. తర్వాత కోలుకుంది. మన మార్కెట్లు ముగిసే సమయానికి 3470 పాయింట్ల నష్టంతో (3.09 శాతం) 110,063 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్ నుంచి ఎప్పుడైనా ప్రతిఘటన ఎదురుకావొచ్చన్న అంచనాలతో ఇప్పటికే ఆ సూచీ దాదాపు 3.7 శాతం మేర నష్టపోయింది. తాజా దాడితో మరో మాస్టర్ స్ట్రోక్ తగిలింది.

# ఫెవికాల్ కా మజ్బూత్ జోడ్, జోడే రఖేగా



ఫెవికాల్ చాలా కాలంగా బలమైన, విడదీ-యరాని బంధాలకు పర్యాయపదంగా ఉంది - సమాజంలో లోతైన, శాశ్వత సంబంధాలను పెంపొందించడానికి అంటుకునే వాటికి అతీతంగా ఉండే ఒక నీతి. ఈ తత్వశాస్త్రానికి అనుగుణంగా, పిడిలైట్ యొక్క ఒక ప్రత్యేకమైన మరియు నవల చొరవ 2025 కుంభ్ సమయంలో విస్తృత ప్రశంసలు మరియు ప్రజల దృష్టిని ఆకర్షించింది. దాని ఫెవికాల్ యొక్క టీకా ఇనిషియేటివ్ ద్వారా, బ్రాండ్ ఒక తీవ్రమైన ఆందోళనను పరిష్కరించింది, పిల్లలు భారీ సమూహాలలో తప్పిపోయినట్లు, తప్పిపోయిన పిల్లలను వారి కుటుంబాలతో తిరిగి కలపడానికి సహాయపడే ఒక వినూత్న పరిష్కారాన్ని అందించడం ద్వారా. హృదయపూర్వక ప్రచారం పిడిలైట్ యొక్క సామాజిక బాధ్యత పట్ల నిబద్ధతను ప్రదర్శించడమే కాకుండా, పవిత్ర సమావేశంలో యాత్రికుల భద్రత మరియు శ్రేయస్సుకు అర్థవంతమైన సహకారంగా నిలిచింది.

టీకా స్టిక్కర్. పిల్లల నుదిటిపై అతికించిన తర్వాత, ఫెవికాల్ టీకా %×ణ% కీలకమైన అత్యవసర వివరాలకు తక్షణ ప్రాప్యతను అందించింది, పిల్లవాడు తప్పిపోయిన సందర్భంలో తల్లిదండ్రులను గుర్తించడానికి వేగవంతమైన మరియు సమర్థవంతమైన మార్గాన్ని నిర్ధారిస్తుంది. కుంభ వేదిక అంతటా ఉన్న ఫెవికాల్ కియోస్కులో, పిల్లల పేరు, తల్లిదండ్రుల పేరు, సంప్రదింపు నంబర్ మరియు ఇంటి చిరునామా వంటి ముఖ్యమైన వివరాలను నమోదు చేయడం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను కాపాడుకోవాలని ప్రోత్సహించారు. ధృవీకరించబడిన తర్వాత ఓటిపి ద్వారా, ఈ సమాచారం కళా టీకా స్టిక్కర్గా అందించబడిన ప్రత్యేకమైన %ు=% కోడ్కు లింక్ చేయబడింది. ఒక పిల్లవాడు తప్పిపోయినట్లు గుర్తించినట్లయితే, ఏదైనా ప్రేక్షకుడు లేదా అధికారి క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయవచ్చు, తక్షణమే అవసరమైన పిల్లవాడిని వారి కుటుంబంతో తిరిగి కలపడాకి వివరాలను పొందవచ్చు. అదనం గా, పిల్లవాడు సురక్షితం గా తిరిగి వచ్చాడని నిర్ధారించడానికి సిస్టమ్ స్కాన్లను ట్రాక్ చేయగలదు.

పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సందీప్ తన్వానీ మాట్లాడుతూ, "ఫెవికోలి అనేది ప్రజల బ్రాండ్, మరియు కుంభ్ వంటి భారీ కార్యక్రమానికి, నిజంగా అర్థవంతమైనది చేయడం మాకు చాలా ముఖ్యం. టీకా చొరవ విజయం నిజమైన ప్రభావాన్ని సృష్టించడంలో మా నమ్మకాన్ని బలపరుస్తుంది మరియు కుటుంబాలను కలిపి ఉంచే బంధాలను బలోపేతం చేయడంలో మా ప్రయత్నాలను కొనసాగించాలని మేము ఎదురుచూస్తున్నాము. అన్నారు.

# అనంతలో హెూండా మోటార్ రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు




అనంతపురం : దేశవ్యాప్తంగా సురక్షిత రైడింగ్ అలవాట్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో, హెూండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అనంతపురంలోని పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మరియు శ్రీ సాయి వెంకటేశ్వర %×ు×% కళాశాలలలో ఒక ఇంటరాక్టివ్ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 2400 మంది విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యువ రోడ్ యూజర్లకు రహదారి భద్రత విద్యను సులభం గా, ప్రాయోగికంగా సంబంధితంగా అందించడమే లక్ష్యంగా ఈ కార్యాచరణ చేపట్టబడింది.య-ువతతో నేరుగా మమేకం కావడం ద్వారా వారి కుటుంబ సభ్యులు మరియు సమాజం అంతటా సురక్షిత రైడింగ్ అలవాట్లను అవలంబించేలా ప్రభావితం చేయవచ్చు. రోడ్ సేఫ్టీ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రమాదాల ను ఊహించుకునే శిక్షణ, క్విజ్లు, గేమ్స్, హెల్మెట్ వినియోగంపై కార్యకలాపాలు మరియు ఇతర యాక్టివిటీల ద్వారా విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. ఇవి రోడ్డు పై తమ బాధ్యతను అర్థం చేసుకోవడానికి, రహదారి భద్రతా సూత్రాలను నేర్చుకోవడానికి, వాటిని అనువర్తించడానికి సహాయపడతాయి.ఈ కార్యక్రమాల విజయవంతానికి పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మరియు శ్రీ సాయి వెంకటేశ్వర %×ు×% బృందాలు సమర్థవంతంగా సహకరించాయి. విద్యార్థులు మరియు సిబ్బంది చూపిన ఉత్సాహం మరియు శ్రద్ధ ఈ కార్యక్రమ ప్రభావాన్ని మరింత బలపరిచింది, తద్వారా ఈ అవగాహన మరింత విస్తరించగలిగింది.

# 'హ్యాక్-ఏఐ-థాన్' ఆవిష్కరించిన ఎస్బీఐ లైఫ్




జీవిత బీమా రంగ భవిష్యత్తును తీర్చిదిద్దడం లో ఏఐని వినియోగించేలా ప్రతిభావంతులను ప్రోత్సహించే దిశగా భారతదేశపు అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ దేశవ్యాప్తంగా 'హ్యాక్-ఏఐ-థాన్'1వ ఎడిషన్ను ఆవిష్కరించింది. కస్టమర్ ఎక్స్పీరియన్స్ను, ప్రోడక్ట్ లభ్యతను మెరుగుపర్చడం, మోసాలను నివారించడంపై ప్రధాన దృష్టితో బీమా వ్యాపారంలో కీలక సవాళ్లకు పరిష్కారాలను సమిష్టిగా రూపొందించడానికి, భారతదేశ వ్యాప్తంగా టెక్ విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక విశిష్టమైన వేదికగా ఉపయోగపడ గలదు.ఎస్బీఐ లైఫ్ హ్యాక్-ఏఐ-థాన్ ప్రాంతీ య రౌండ్లలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా టెక్ విద్యార్థుల నుంచి 7,500 మంది రిజిస్ట్రేషన్లు వచ్చాయి. పుణె, ఢిల్లీ, చెన్నైలో ప్రాంతీయంగా నిర్వహించిన పోటీల్లో తమ వినూత్నమైన ఐడియాలను ఆవిష్కరిం చేందు కు, కఠినతరమైన ప్రక్రియ ద్వారా, దేశవ్యాప్తం గా 50 టీమ్లు ఎంపిక చేయబ డ్డాయి. ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఫినాలేలో తమ వినూత్న సొల్యూషన్స్ను ఆవిష్కరించేందుకు ఈ ప్రాంతీయ ఫైనలిస్టుల నుంచి టాప్ 15 టీమ్లు ఎంపిక చేయబడతాయి. ఒరిజినాలిటీ, సాధ్యాసాధ్యాలు, వాస్తవిక ప్రపంచంలో ఎంత వరకు ఉపయోగపడ తాయనే అంశాల ప్రాతిపదికన జ్యూరీ ఈ వినూత్న సొల్యూషన్స్కి రేటింగ్ ఇస్తుంది.

"సంప్రదాయ సరిహద్దుల పరిధులను దాటి వైవిధ్యంగా ఆలోచించే వారు సమిష్టిగా పని చేసినప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తాయి. సైబర్సెక్యూరిటీ, పర్సనలైజేషన్, మోసాల నివారణ వంటి వాస్తవ ప్రపంచపు సవాళ్లను పరిష్కరించేందుకు యువ ప్రతిభావంతులను ఆహ్వానించడం ద్వారా, భవిష్యత్తులో బీమా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండే సొల్యూషన్స్ను కనుగొనేలా ఎస్బీఐ లైఫ్ యొక్క హ్యాక్-ఏఐ-థాన్ ప్రోత్సహిస్తుంది. కస్టమర్లకు మెరుగైన అనుభూతిని అందించేందుకు సమిష్టితత్వంతో, టెక్నాలజీ ఆధారిత విధానాల ను అమలు చేయడంపై మాకున్న నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది" అని ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆఫ్ బ్రాండ్ (కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ సీఎస్ఆర్) రవీంద్ర శర్మ తెలిపారు.

"తమకు ప్రియమైన వారి భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేయడం ద్వారా తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించాలనేది ఎస్బీఐ లైఫ్ ఉద్దేశం. డిజిటల్-ఫస్ట్ ప్రపంచంలో బీమాను మరింత సరళతరం చేయడం, మరింత అందుబాటు లోకి తేవడం, సందర్భోచితంగా మార్చే ఆవిష్కరణ లను రూపొందించేలా యువతకు సాధి కారత కల్పించాలన్న ఈ విజన్కి ఎస్బీఐ లైఫ్ హ్యాక్-ఏఐ-థాన్ అనేది కొనసాగింపు లాంటిదే. ఇందులో పాల్గొన్నవారి సృజనా త్మకత, సమస్యలను పరిష్కరించడంలో వారికి గల ఆలోచనా విధానాలనేవి, భవిష్యత్ తరాలు అర్థవంతమైన మార్పు తేగలవన్న మా విశ్వా సాన్ని మరింత పటిష్టపర్చేవిగా ఉన్నాయి. జీవితాలకు బీమా కల్పించడమే కాదు, వారికి సాధికారత కూడా కల్పించాలన్న %-% అప్నే లియే, అప్నోం కే లియే %-% అనే మా హామీని నిలబెట్టుకునేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

## మాతృదినోత్సవ వేళ, కాలిఫోర్నియా బాదం పోషకాలు




: అమ్మ , ప్రతిరోజూ ఇచ్చే అంతులేని ప్రేమ, సంరక్షణ మరియు నిశ్శబ్ద బలాన్ని ఏ ఒక్కరూ భర్తీ చేయలేరు. మనం తిన్నామా అని అడగడం నుండి అందరూ బాగున్నారా అని నిర్ధారించుకోవడం వరకు, అమ్మ , ఎల్లప్పుడూ ఇతరులకు ప్రాధాన్యత ఇస్తోంది. కానీ, మనం వారు ఎలా ఉన్నారో అడగడం దగ్గరే ఆగిపోతుంటాము. ఈ మాతృదినోత్సవ వేళ, అమ్మను జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా వేడుక జరుపుకుందాం. ఇందుకు ఒక ఆలోచనాత్మక మార్గం కాలిఫోర్నియా బాదంను ఆమె దినచర్యలో భాగం చేయడం.

గింజల రాజుగా పిలువబడే కాలిఫోర్నియా బాదం, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం మరియు విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలకు సహజ వనరు. ఆమె దినచర్యలో కొన్ని బాదం పప్పులను జోడించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం తో పాటుగా , గుండె ఆరోగ్యానికి మద్దతు అందిస్తుంది , మెరిసే చర్మానికి , బరువు నిర్వహణకు మరియు శక్తిని అందించడంలో సహాయపడుతుంది.

బాలీవుడ్ నటి , సెలబ్రిటీ సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ, "మా అమ్మ ఆరోగ్యానికి తోడ్పడేదాన్ని బహుమతిగా ఇవ్వడం నేను ఒక నియమంగా చేసుకున్నాను. ప్రతి మదర్స్ డేకి నేను మా అమ్మ కోసం రుచికరమైన , పోషకమైన ప్రత్యేకమైన డెజర్ట్ తయారు చేయడం చేస్తాను. ఆరోగ్యాన్ని పెంచడానికి నేను ఎల్లప్పుడూ కాలిఫోర్నియా బాదం పప్పులను కలుపుతాను. ఇప్పుడు మా అమ్మాయి కూడా నాలాగే ఆరోగ్యానికి మొదటి స్థానం ఇచ్చే బహుమతులను ఎంచుకోవడం ప్రారంభించింది" అని అన్నారు.

ఫిట్నెస్ మరియు సెలబ్రిటీ బోధకురాలు యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ, " శిక్షణ పొందే చాలా మంది తరచుగా వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఏమి తినాలో అడుగుతారు. కాలిఫోర్నియా బాదం నా సిఫార్సులలో ఒకటి. అవి ప్రోటీన్, జింక్, ఐరన్, మంచి కొవ్వులు మరియు విటమిన్ ఈవంటి 15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఫిట్నెస్ కోసం సమయం కేటాయించడం మరియు బాదం వంటి సరళమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం అనేది మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవడానికి గొప్ప మార్గం" అని అన్నారు.

న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్కేర్లో డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, "తల్లులుగా, మనం ఎల్లప్పుడూ మన పిల్లలు లేదా భర్త తింటున్నారా అని తనిఖీ చేస్తాము - కానీ మన స్వంత పోషకాహారం గురించి విస్మరిస్తుంటాము. రోజువారీ ఆహారంలో బాదం వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని జోడించమని నేను సిఫార్సు చేస్తున్నాను" అని అన్నారు.

## ఇండియా ఫోకస్డ్ ఫండ్లను ప్రారంభించిన బంధన్ ఎఎంసి

Bandhan AMC

హైదరాబాద్ 20 బిలియన్ల యుఎస్ డా4లర్ల ఏయుఎంతో భారతదేశంలోని ప్రముఖ ఆస్తి నిర్వాహకులలో ఒకరైన బంధన్ ఎఎంసి లిమిటెడ్, దాని ఐఎఫ్ ఎస్ ఇ బ్రాంచ్ ద్వారా గిఫ్ట్ సిటీలో తన కార్యకలాపాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. విదేశీయులు, కుటుంబ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్ మరియు సంస్థాగత పెట్టుబడిదారులు, పెన్షన్ ఫండ్లు, ఎండోమెంట్ ఫండ్లు, అలాగే ప్రవాస భారతీయులు వంటి అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఇప్పుడు ఈక్విటీ ఆధారిత బంధన్ ఇండియా లార్జ్ అండ్ మిడ్-క్యాప్ ఫండ్ లేదా బంధన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్లో పెట్టుబడి పెట్టడం ద్వారా భారతదేశ వృద్ధి కథలో పాల్గొనవచ్చు. ప్రత్యామ్నాయంగా, సురక్షితమైన కానీ అధిక-నాణ్యత గల స్థిర ఆదాయ నిధి కోసం చూస్తున్న పెట్టుబడిదారులు బంధన్ ఇండియా ప్రభుత్వ సెక్యూరిటీల నిధిలో పెట్టుబడి పెట్టడానికి ఎంచుకోవచ్చు. పన్ను సమర్థవంతమైన పెట్టుబడి మార్గాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు, బాగా స్థిరపడిన ట్రాక్ రికార్డ్ ఉన్న నిధులలో పెట్టుబడి పెట్టడానికి ఈ నిధులు అవకాశాన్ని కూడా అందిస్తాయి.

బంధన్ ఏఎంసి సిఈఓ %ూ% విశాల్ కపూర్ మాట్లాడుతూ , "గత కొన్ని సంవత్సరాలుగా, భారత మార్కెట్లో దీర్ఘకాలిక పెట్టుబడిదారుల వాటా ఆకట్టుకునే వేగంతో పెరిగింది, దేశీయ పెట్టుబడిదారులు సంపద సృష్టి మరియు సంరక్షణ కోసం మ్యూచువల్ ఫండ్ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. గిఫ్ట్ సిటీలో మా మూడు ఇండియా ఫోకస్డ్ ఫండ్ల ప్రారంభంతో, భారతదేశ వృద్ధి కథను కోల్పోయిన/ప్రక్కనే ఉన్న అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇప్పుడు వారు అధిక వృద్ధి ఈక్విటీ మార్కెట్లలో చేరాలనుకుంటున్నారా లేదా భారతదేశంలో సురక్షితమైన ప్రభుత్వ మద్దతు ఉన్న సెక్యూరిటీల మార్కెట్లో చేరాలనుకుంటున్నారా అని ఎంచుకోవచ్చు. బంధన్ ఏఎంసి 25 సంవత్సరాల సుదీర్ఘ వారసత్వం మరియు ఫండ్ నిర్వహణలో నైపుణ్యం భారతీయ మార్కెట్ గురించి మాకున్న లోతైన అవగాహన నుండి పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చడానికి ప్రయత్నిస్తుంది." అన్నారు.

# కొత్త ఫీచర్లతో హ్యుందాయ్ ఎక్స్టర్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ప్రసిద్ధ ఎంట్రీ ఎస్యువి , హ్యుందాయ్ ఎక్స్టర్ కి ఎస్ స్మార్ట్ మరియు ఎస్ ఎక్స్ స్మార్ట్ అనే రెండు కొత్త వేరియంట్లను జోడించినట్లు ప్రకటించింది. హ్యుందాయ్లై ఎక్స్టర్ నప్ యొక్క ఈ వ్యూహాత్మక విస్తరణ వినియోగదారులకు అధునాతన ఫీచర్ల యొక్క విస్తృత ఎంపికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా అద్భుతమైన హ్యుందాయ్ %ాఖు% లైనప్ యొక్క యాక్సెసిబిలిటీని మరింత మెరుగుపరుస్తుంది. యువ భారతీయ కొనుగోలుదారుల అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలను తీర్చడానికి కొత్త వేరియంట్లను ఆలోచనాత్మకంగా రూపొందించారు, ఆకర్షణీయమైన ధరకు శైలి, సౌలభ్యం మరియు పనితీరు యొక్క పరిపూర్ణ మిశ్రమాన్ని అందిస్తారు.

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హెూల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్త రుణ్ గార్గ్ మాట్లాడుతూ, " మేము సాంకేతికతను ప్రజాస్వామ్యీకరించడానికి మరియు అర్థవంతమైన ఆవిష్కరణలను విస్తృత శ్రేణి వినియోగదారులకు అందుబాటులో ఉంచడానికి కట్టుబడి ఉన్నాము. హ్యుందాయ్ ఎక్స్టర్ లో ఎస్ స్మార్ట్ మరియు ఎస్ ఎక్స్ స్మార్ట్ వేరియంట్ల పరిచయం ఈ కస్టమర్ కేంద్రీకృత తత్వశాస్త్రానికి ప్రతిబింబం. ఈ కొత్త వేరియంట్లతో, మేము యువ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న భారతీయ కొనుగోలుదారులకు మరింత ఆకర్షణీయమైన విలువ ప్రతిపాదనను అందిస్తున్నాము. హ్యుందాయ్ ఎక్స్టర్ ఆకాంక్షలను పునర్నిర్వచించడం కొనసాగిస్తుందని మరియు కస్టమర్లకు ఇష్టమైన %ాఖు%గా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని మేము విశ్వసిస్తున్నాము." అన్నారు.

# మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారు: రాజ్నాథ్ సింగ్



న్యూఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్కు గట్టి జవాబిచ్చామని కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. రాత్రికిరాత్రి మన సైనికులు చరిత్ర సృష్టించారని కొనియాడారు. అలాగే సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు చెప్పారు.
ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్కు చెందిన ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదు-పాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.
"మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడులు చేసి సత్తా చాటారు. ఈ క్రమంలో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించలేదు. ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు.
పహల్గాంలో అమాయకపౌరులను చంపిన వారినే మట్టుపెట్టాం. దేశ భద్రతకు భంగం కలిగించే చర్యలను సహించం. భారత్ లక్ష్యం పాక్ కాదు.. ఉగ్రవాదులు. ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక సరిహద్దు రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో ఉన్నాం" అని మంత్రి వెల్లడించారు.
పహల్గాం ఉగ్రదాడి తో భారత్, పాక్ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ మనదేశం ప్రతీకార చర్యలు చేపట్టింది. భారత్పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది.
పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. ఆపరేషన్ సిందూర్పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పోస్టులు పెట్టారు.

# అసలు సినిమా ముందుంది

**■ భారత మాజీ ఆర్మీ 28వ చీఫ్ మనోజ్ నరవాణే**
**■ సోషల్ మీడియాలో సంచలన పోస్ట్**
**■ వణుకుతున్న శత్రుదేశం పాకిస్థాన్**



భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవాణే బుధవారం సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది భారతదేశం చేపట్టిన ఒక చిన్న ఆపరేషన్ మాత్రమే అని అర్థం వచ్చేలా పోస్టో పేర్కొన్నారు. భారత సైన్యం 28వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ మనోజ్ నరవాణే, పాకిస్థాన్పై ఆపరేషన్ సిందూర్ తర్వాత సోషల్ సైట్ ఎక్స్లో "సినిమా ఇంకా మిగిలి ఉంది" అని రాసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్థాన్లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లను లక్ష్యంగా చేసుకుని భారత రక్షణ దళాలు వైమానిక దాడులు నిర్వహించిన కొన్ని గంటల తర్వాత మనోజ్ నరవాణే ఈ ప్రకటన చేశారు. దీంతో ఇప్పుడు పాకిస్థాన్ లో టెన్షన్ మొదలైంది. మరోవైపు పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్, ఆర్మీ, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలని పాకిస్థాన్ ప్రభుత్వం సైనిక దళాలను కోరింది. భారత సైనిక చర్యకు ప్రతిస్పందనగా, పాకిస్థాన్ భారతీయ దౌత్యవేత్తను పిలిచి, నిరసన తెలియజేసింది. భారత దాడులకు ప్రతీకారం తీర్చుకునే హక్కు పాకిస్థాన్ కి ఉందని ఆ దేశ సమాచార మంత్రి అతుల్లా తరార్ తీవ్రంగా స్పందించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ "కఠినమైన యుద్ధ చర్య"కు పాల్పడిందని పాక్ ఆరోపించింది. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. పాకిస్తాన్ పీఎం షహాబాజ్ షరీఫ్ బుధవారం జాతీయ ప్రసంగానికి ముందు అత్యవసర జాతీయ భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్పై ప్రతీకారం తీర్చుకునేందుకు ఎక్కువ సమయం పట్టదని, ఇప్పటికే సైనిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అన్నారు.

## ఉగ్రవాదుల సామూహిక అంత్యక్రియలు పాల్గొన్న పాక్ ఆర్మీ, ఐఎస్ఐ



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా జరిపిన "పహల్గామ్ ఉగ్రదాడి"కి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. బుధవారం తెల్లవారుజామున "ఆపరేషన్ సిందూర్" పేరుతో పీఓకే, పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలపై భీకర దాడులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో దాదాపుగా 80 మంది వరకు లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు హతమార్చింది. ఈ ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలు ఉన్న బహవల్పూర్, మురిడ్కేపై దాడులు నిర్వహించడం ఈ ఆపరేషన్కి హైలెట్గా మారింది.ఇదిలా ఉంటే, ఈ దాడుల్లో అనుకున్న సంఖ్య కన్నా ఎక్కువ మంది ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. పాకిస్తాన్ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ మారాయి. కీలక ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. వీరందరికి సామూహిక అంత్యక్రియలు చేపడుతున్నారు. వీరి మృతదేహాలపై పాకిస్తాన్ జెండాను ఉంచి నివాళులు అర్పిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఎంత మద్దతు ఇస్తుందో తెలుస్తోంది. ఇన్నాళ్లు మా దేశంలో ఉగ్రవాదులు లేరని బుకాయిస్తూ వస్తున్న పాకిస్తాన్, చనిపోయిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో, ఈరోజుల్లో పాల్గొనడటం చర్చనీయాంశంగా మారింది. పాక్ ఆర్మీ, పాకిస్తాన్ పోలీసులు, ఐఎస్ఐ అధికారులు ఉగ్రవాదులకు నివాళులు అర్పిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. వీరంతా ఉగ్రవాదుల అంతిమ యాత్రలో ముందు వరసలో పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి

**సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, సీఎస్ లతో అమిత్ షా సమావేశం**



ఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షా సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కొద్దిసేపటిక్రితం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు.ఇలా ఉండగా, భారత ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భవిష్యత్ లో తీసుకోబోతున్న చర్యలు, యుద్ధానికి సంబంధించిన కీలక సమాచారాన్ని ప్రధాని, రాష్ట్రపతికి వివరించినట్లు తెలుస్తోంది. ఇలా ఉండగా, రేపు మరోసారి అఖిలపక్షం భేటీ కాబోతోంది. యుద్ధం నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి, భవిష్యత్ లో తీసుకుంటున్న చర్యల గురించి ప్రభుత్వం విపక్షాలకు వివరించనుంది.ఆపరేషన్ సిందూర్ పై రేపు జరిగే అఖిలపక్ష సమావేశం చాలా కీలకం కానుంది. ఉదయం 11గం.లకు పార్లమెంటులో అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది కేంద్రం. ఈ భేటీలో ప్రధాని మోదీ కూడా పాల్గొనే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వివరాలు వెల్లడించారు. పార్లమెంట్ కాంప్లెక్స్లోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ వివరాలు.. భారత్ పాక్ సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధత తదితర విషయాలను అఖిలపక్ష నేతలకు కేంద్రం వివరించనుంది.ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ పాకిస్తాన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు వాయిదా వేసుకున్నారు. క్రొయేషియా, నెదర్లాండ్స్, నార్వే దేశాల పర్యటనను వాయిదా వేసుకున్నారని ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. ఇండియా, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్పై దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వచ్చింది.

## పహల్గాం దాడి సమాచారం ఇవ్వండి

ఢిల్లీ: పహల్గాం దాడి నేపథ్యంలో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత్-పాక్ సరిహద్దు ప్రాంతాల్లో నిబంధనలను ఉల్లంఘించి పాకిస్తాన్ సైన్యం కాల్పులు కొనసాగిస్తోంది. కాగా ఉగ్రదాడి కేసుపై ఇప్పటికే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) (%బీఎూ%) విచారణ చేపట్టింది. పహల్గాం దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తమకు పంపాలని ఎన్ఐఏ స్థానికులను కోరింది. ఈ ఘటనపై సమాచారం ఉంటే 9654958816 లేదా 01124368800 నంబర్లకు పంపాలని పర్యాటకులు, స్థానికులకు దర్యాప్తు సంస్థ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.
"ఉగ్రదాడికి సంబంధించి ఇప్పటికే అధిక సంఖ్యలో ఫొటోలు, వీడియోలు సేకరించి వాటిని నిశితంగా పరిశీలిస్తున్నాం. పర్యాటకులు, స్థానికులకు దాడికి సంబంధించి ఏమైనా వివరాలు, సమాచారం తెలిసినా, ఇతరుల నుంచి విన్నా సంస్థ అధికారులను సంప్రదించాలి. ఆ సమాచారం మా దర్యాప్తునకు సహకరిస్తుంది.

# 'ఆపరేషన్ సిందూర్' అదరహో

**■ ప్రత్యేకంగా పర్యవేక్షించిన ప్రధాని మోదీ ■ దేశం గర్వకారణమైన క్షణమని ప్రధాని హర్షం**
**■ రాష్ట్రపతి ముర్ముతో మోదీ ప్రత్యేక భేటీ ■ ఉగ్రస్థావరాలపైదాడుల విషయమై వివరణ**
**■ రానున్న రోజులలో మరిన్ని దాడులుంటాయని వెల్లడి ■ మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన ■ ఉగ్రవాద శిబిరాలపై దాడులను వెల్లడించిన భారత ఉన్నతాధికారులు**



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్తో పాక్ భూభాగంలో మన బలగాలు విజయవంతంగా దాడులు చేపట్టాయి. ఈ పరిణామాలపై మోదీ స్పందించారు.
పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ స్ట్రైక్స్ గురించి ప్రధాని సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమైన దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం పీఓకేలో ఐదు, పాక్లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్లు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో.. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ మాట్లాడారు.

**ఆపరేషన్ సిందూర్పై ప్రశంసలు**

మరోవైపు, భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. సైన్యం నిర్వహించిన ఆపరేషన్ను కేబినెట్ ప్రశంసించింది. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమైన దాడిగా ఆపరేషన్ సిందూర్ను అభివర్ణించారని సమాచారం. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారు.

**కేబినెట్ మీట్లో కీలక నిర్ణయం**

ఈ సమావేశంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. బటిఖ అప్గ్రేడేషన్ కోసం 60వేల కోట్ల రూపాయల జాతీయ పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీకి ముందు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సహాధ్యుల్తో పరిస్థితి గురించి ప్రధానికి వివరించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ లోని ఉగ్రస్థావరాలపై సైన్యం మెరుపు దాడులు నిర్వహించింది. అత్యంత కచ్చితత్వంతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపింది.

**ముర్ముతో మోదీ భేటీ :** మరోవైపు, కేబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రధాని మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్రపతితో మోదీ సమావేశమైన విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం సోషల్మీడియాలో వెల్లడించింది. అందుకు సంబంధించిన చిత్రాలను కూడా షేర్ చేసింది.

# అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ లకి శిక్షణ ఇచ్చిన శిబిరాలు లేపేశాం

## ఆపరేషన్ సిందూర్ పై విదేశాంగశాఖ, రక్షణశాఖ ప్రకటన



న్యూఢిల్లీ: విదేశాంగశాఖ, రక్షణశాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించింది. ఉగ్ర ఘటనలపై మీడియా సమావేశంలో వీడియో ప్రదర్శించింది. ఈ మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాతో మాట్లాడారు. పక్కా ప్లానింగ్తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టాం అని వెల్లడించారు. సీమాంతర ఉగ్రవాదంపై పోరాటం భారత్ హక్కుగా పేర్కొన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి ట్రైనింగ్ ఇచ్చిన శిబిరాలను ధ్వంసం చేశామన్నారు.'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని టెర్రరిస్టు గ్రూపులు జైషే మహ్మద్, లష్కరే తోయిబా స్థావరాలే లక్ష్యంగా భారత దాడులు జరిపిందని అధికారులు తెలిపారు. క్షిపణి దాడుల్లో పాక్ సైనిక సదుపాయాలను ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. భారత్పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై కచ్చితమైన దాడులు జరిపిందని వెల్లడించారు. మరోవైపు, ఎల్ఓసీ వద్ద పాక్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కాల్పులు జరుపుతోందని పేర్కొన్నారు. దీంతో భారత్ దీటుగా సమాధానం ఇస్తోందని చెప్పారు.

**'జమ్మూకశ్మీర్ అభివృద్ధి అడ్డుకోవాలనే పహల్గాం దాడి':** "పహల్గాం ఘటనలో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఉగ్ర మూకలకు పాకిస్తాన్ అండగా నిలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనక టీఆర్ఎఫ్ ఉంది. టీఆర్ఎఫ్పై పాకిస్తాన్ అండదండలున్నాయి. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఇప్పటికే నిషేధం ఉంది. ఉగ్ర సంస్థలపై నిషేధం దృష్ట్యా టీఆర్ఎఫ్ పేరుతో కార్యకలాపాలు. టీఆర్ఎఫ్ వెనక ఉన్నది లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్ర సంస్థలే. జమ్మూకశ్మీర్ను అతలాకుతలం చేయడమే లక్ష్యంగా పహల్గాం దాడి. కొంతకాలంగా కశ్మీర్లో పర్యాటకం వృద్ధి చెందుతోంది. జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకునేందుకే పహల్గాం దాడి. పహల్గాంలో అతి క్రూరంగా ఉగ్రదాడి జరిగింది. కుటుంబసభ్యుల కళ్ల ముందే కిరాతకంగా చంపారు. టీఆర్ఎఫ్ గురించి ఇప్పటికే ఐరాసకు ఫిర్యాదు చేశాం. ప్రత్యక్ష సాక్షుల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాక్ చరిత్ర ప్రపంచానికి తెలిసిందే. ఉగ్రవాదంపై పోరులో భాగం గా ఇప్పటికే అనేక చర్యలు చేపట్టాం' అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

**'21 స్థావరాలను గుర్తించాం- 9 ప్లేస్లను టార్గెట్ చేశాం' :** అనంతరం, 'ఆపరేషన్ సిందూర్' జరిపిన తీరును కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరించారు. "జమ్మూకశ్మీర్లోని పహల్గాం ఉగ్ర దాడి మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. గత 30 ఏళ్లుగా పాకిస్తాన్ టెర్రరిస్టులను సొంతగా కల్పిస్తోంది. ఆ దేశంతో పాటు పీఓకేలోనూ టెర్రరిస్ట్ క్యాంప్లు ఉన్నాయి. ఇంటెలిజెన్స్ సమాచారం సాయంతో మొత్తం 21 స్థావరాలను గుర్తించాం. అందులో 9 ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకున్నాం. మేము కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు చేశాం. పాకిస్తాన్ పౌరులకు హాని చేయకుండా దాడులు నిర్వహించాం. ఆర్మీ శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు. మే6, 7 అర్ధరాత్రి 1.05-1.30 గంటల మధ్య ఆపరేషన్ సిందూర్ జరిగింది. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో లాహోర్కు 40కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలో గల లష్కరే తోయిబా కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబయి దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ ట్రైనింగ్ తీసుకున్నారు" అని కర్నల్ సోఫియా ఖురేషి తెలిపారు.

**రక్షణ శాఖ కీలక ప్రకటన**అలాగే- ఆపరేషన్ సిందూర్పై రక్షణ శాఖ మంగళవారం తెల్లవారుజామున 1.44 గంటలకు కీలక ప్రకటన విడుదల చేసింది. పూర్తి కచ్చితత్వంతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపామని పేర్కొంది. పాకిస్తాన్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని వెల్లడించింది. "కొద్దిసేపటి క్రితం భారత సాయుధ దళాలు పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఆపరేషన్ సిందూర్ను ప్రారంభించాయి. అక్కడి నుంచే భారత్పై ఉగ్రదాడులకు ప్రణాళికలు వేశారు. ఉగ్రవాద స్థావరాలనే టార్గెట్ చేసుకున్నాం. లక్ష్యాల ఎంపిక, అమలులో భారత్ సంయమనాన్ని ప్రదర్శించింది" అని ప్రకటనలో పేర్కొంది.

**మసూద్ అజార్ టార్గెట్ గా దాడులు! :** పాకిస్తాన్ ఐఎస్ఐ, అఫ్గానిస్తాన్ అప్పటి తాలిబాన్ నాయకులు, ఒసామా బిన్ లాడెన్, ఫాక్లోని సున్నీ మత తత్వ సంస్థల సహాయంతో మసూద్ అజార్ 2000 జనవరిలో జైషే మహ్మద్ను స్థాపించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్లోని బహవల్పూర్లోని స్థావరంలో ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టాడు. 2001లో పార్లమెంటు, 2000 లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ, 2016లో పఠాన్ కోట్లోని ఐఏఎఫ్ స్థావరంపై, 2019లో పుల్వామాపై జైషే మహ్మద్ గ్రూప్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మసూద్ అజార్ను చెందిన జైషే మహ్మద్ను ఉగ్రవాద సంస్థగా పేర్కొంది. అలాగే మసూద్ను భారత్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. ఆ తర్వాత అజార్ అంతగా బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. జైషే మహ్మద్ ఉగ్రస్థావరాలే టార్గెట్ గా తాజాగా దాడులు జరిపింది.

**ప్రపంచదేశాలకు దాడుల గురించి తెలియజేసిన భారత్ :** భారత్ ప్రతీకార దాడులు చేపట్టిన అనంతరం పలు దేశాలకు సమాచారం అందించింది. భారత భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ అమెరికా భద్రతా సలహాదారు, విదేశాంగ మంత్రితో మాట్లాడారు. దాడుల గురించి ఆయనకు వివరించారు. ఈ మేరకు వాషింగ్టన్ లోని భారత రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. "పహల్గాం ఉగ్రదాడిలో పాక్ కు చెందిన ఉగ్రవాదుల ప్రమేయం ఉందని స్పష్టమైన సమాచారం ఉంది. అలాగే విశ్వసనీయ ఆధారాలు, సాంకేతిక సమాచారం, ప్రాణాలతో బయటపడిన వారి సాక్ష్యం, ఇతర రుజువులు భారత్ వద్ద ఉన్నాయి. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారి మౌలిక సదుపాయాలపై పాకిస్తాన్ చర్యలు తీసుకుంటుందని భావించాం. గడిచిన 15రోజుల్లో ముష్కరులపై పాక్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా భారత్పై తప్పుడు ఆరోపణలు చేసింది. అందుకు ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపాం. పాకిస్తాన్ పౌరు, ఆర్థిక, సైనిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోలేదు." అని ప్రకటనలో పేర్కొంది.

**చరిత్రలో తొలిసారి మహిళా అధికారులు :** అధికారులు ఈ ఆపరేషన్ సిందూర దాడుల తీరును వివరిస్తుండగా, దాడులు వీడియో ప్రజెంటేషన్ను మీడియాకు ప్రదర్శించారు. సమావేశానికి ముందు గతంలో భారత్ జరిపిన దాడుల వీడియోలను ప్రదర్శించారు. ఇంకా ప్రత్యేకంగా చరిత్రలో తొలిసారి మహిళా మిలిటరీ అధికారులతో ఆపరేషన్ వివరాలని వెల్లడించడం విశేషం.

# అర్ధరాత్రి 'ఆపరేషన్ సిందూర్'



**■ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులు ■ పహల్గాం ఉగ్రదాడి కి భారత్ ప్రతీకారం**
**■ మిస్సైళ్లలో 9 శిబిరాలపై దాడి చేసి విధ్వంసం ■ కనీసం వంద మంది ముష్కరులను మట్టు పెట్టిన భారతసైన్యం**
**■ పలు ఉగ్రవాద కేంద్రాలను పసిగట్టామన్న ఆర్మీ అధికారులు ■ బదులు తీర్చుకుంటామంటూ పాక్ ప్రకటన**

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ చేపట్టి మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. క్షిపణులతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ తో పాటు పాకిస్తాన్లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు వెల్లడించింది.

**భారత్లో పలు ఎయిర్పోర్ట్లు మూసివేత!**అయితే దాడులు ఏయే ప్రాంతాల్లో చేశారనే విషయాన్ని ఇండియన్ ఆర్మీ వెల్లడించలేదు. మరోవైపు, దాడుల నేపథ్యంలో శ్రీనగర్, జమ్ము, అమృత్సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలు భారత్ మూసివేసినట్లు తెలుస్తోంది.

**దాడులపై పాకిస్తాన్ ప్రధాని స్పందన :** భారత్ దాడులు యుద్ధ చర్యలని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దీనిపై పాక్లోని 5 ప్రాంతాల్లో దాడులు చేసింది. ఈ చర్యకు పాక్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. ఈ సమయంలో పాకిస్తాన్ సైన్యం వెంట దేశమంతా ఉంది. శత్రువును ఎలా ఎదుర్కోవాలో పాక్, ఆర్మీకి తెలుసు. ప్రత్యర్థి దుష్ట ప్రణాళికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరనీయం" అని ఎక్స్లో ఆన్నారు.

**దాడులు ధ్రువీకరించిన పాకిస్తాన్ :** పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలపై చేసిన దాడులను ఆ దేశం ధ్రువీకరించింది. దీనిపై పాక్ డీజీ ఐఎస్పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ కూడా ఈ ఘటనపై స్పందించారు. పాకిస్తాన్లోని కోట్లీ, మురిడ్కే, బహవల్పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ముగ్గురు చనిపోయారని, 12 మందికి గాయాలైనట్లు పాక్ ఆర్మీ తెలిపింది. సమయం చూసుకొని బదులుగా స్పందిస్తామని చెప్పారు. భారత్ తాత్కాలిక ఆనందాన్ని శాశ్వత దుఃఖంతో భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికారు.

**బార్డర్లో టెన్షన్ టెన్షన్!** పాకిస్తాన్ ప్రధాని ప్రకటన తర్వాత ఎల్ఓసీ వెంబడి పూంచ్, రాజౌరి సెక్టార్లలో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడిందిత. దీంతో భారత్ సైన్యం కూడా దీటుగా కాల్పులు ప్రారంభించింది. దీంతో సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్ట్ గ్రూప్ లష్కరే తోయిబాకు కేంద్రంగా ఉంది. ఇక పాక్ పంజాబ్ ప్రావిన్స్లోని బహవల్పూర్లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్-ఎ- మహ్మద్ హెడ్ క్వార్టర్స్ ఉంది.

**ఎక్కడికక్కడ అలర్ట్ :** భారత్ చేసిన మెరుపు దాడులతో పాకిస్తాన్ అప్రమత్తమైంది. లాహోర్, సియాల్కోట్ విమానాశ్రయాలను 48గంటల పాటు మూసివేసినట్లు సమాచారం.మరోవైపు, దాడుల తర్వాత భారత్ కూడా అలర్ట్ అయింది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ అమెరికా ఎన్ఎస్ఏ మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల వివరాలను ఆయనకు వివరించారు.భారత్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ అలర్ట్ అయ్యాయి. పాక్ ఎలాంటి దుస్సాహసానికి దిగినా నిలువరించేందుకు బార్డర్ వెంటనే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఆర్మీ మోహరించింది.

## సైనిక బలగాలకు పూర్తి మద్దతు: సీడబ్ల్యూసీలో కీలక నిర్ణయం



ఢిల్లీ: పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో తమ పార్టీ తరపున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ స్థాయిలో ఐక్యంగా ఉంటామన్నారు. దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు.

**రేపు అఖిలపక్ష సమావేశం**

ఉగ్ర స్థావరాలపై దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్లో ఈ సమావేశం జరుగనుంది. పహల్గాం దాడి అనంతరం ఏప్రిల్ 24న కూడా కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించింది.

## కాల్పులతో రెచ్చిపోయిన పాక్...

**15 మంది భారత పౌరులు మృతి**

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో భారత ఆర్మీ మంగళవారం అర్ధరాత్రి "ఆపరేషన్ సిందూర్" పేరిట పాక్ ఆక్రమిత కశ్మీర్(%భూూ%) లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి.. 80 మంది ముష్కరులను అంతమొందించింది. వీరిలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు ఉన్నారు. అయితే ఈ అకస్మాత్తు చర్యతో ఏం చేయాలో తెలియని పాక్.. సాధారణ భారత పౌరులపై రెచ్చిపోయి కాల్పులకు తెగబడింది. ఎల్ఓసి వెంట బుధవారం పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో 15 మంది భారత పౌరులు మరణించగా.. 43 మంది తీవ్రంగా గాయపడినట్లు ఇండియన్ ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ఆపరేషన్ సిందూర్ వార్త వెలువడిన అనంతరం పూంచ్ ), తంగ్ధర్ సెక్టార్ లో పాక్ బలగాలు సాధారణ పౌరుల నివాసాలే లక్ష్యంగా కాల్పులకు పాల్పడుతోంది. భారత సైన్యాన్ని ఎదుర్కోలేక సామాన్యులపై దాడికి దిగడం పట్ల భద్రతా బలగాల అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ చర్యకు కూడా త్వరలోనే గట్టిగా బదులు ఇస్తామని హెచ్చరించారు.

# ఆపరేషన్ సింధూర్‌పై టీడీపీ నేతలు హర్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పహల్గామ్ లో నరమేధానికి ప్రతికారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి తొమ్మిది ఉగ్ర పోస్ట్ లను ధ్వంసం చేయడంపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు హర్షం వ్యక్తం చేశారు. వందే మాతరం నినాదాలతో భారత్ మాతకు జేజేలు పలికారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోవుతున్న కేంద్రానికి, మోదీకి టీడీపీ సంపూర్ణ మద్దతు తెలువుతుందన్నారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడారు. ..

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..**

ఉగ్రవాదులపై జరిగిన దాడిని యావత్ దేశం గర్విస్తుంది. ఉగ్రమూకలను అంతం చేసేందుకు ఏ చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఇస్తామని ఇప్పటికే మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ లు మొన్న జరిగిన అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ సభలో ప్రజల సమక్షంలోనే బహిరంగంగా తెలియజేశారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టం గర్వించే విషయం. ఇటువంటి సందర్భంలో కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా యావత్ భారతావని మోదీ తీసుకునే నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలపాలి. భారత సైన్యానికి యావత్ దేశం అండగా ఉంటుంది. సైన్యం ధైర్యంగా ఉగ్రవాదులను పాతిపెట్టి పౌరుల భద్రతను పరిరక్షించాలి.

**పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ..**

ప్రపంచ మద్దతుతో ఉగ్రమూకలను అనిచేందుకు భారత్ పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను హతం చేయడం హర్షించాల్సిన విషయం. రాత్ర జరిగిన దాడికి పాకిస్తాన్ లోని ఉగ్రమూకలు వణికిపోతున్నారు. వారు మనవైపు చూడాలంటే భయపడేలా మోడి చర్యలు తీసుకుంటున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వానికి అండగా ప్రతి ఒక్కరు నిలబడాలి. ప్రపంచం అంతా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తుంది. సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్న ఉగ్రమూకలను పూర్తిగా తుదముట్టించాలి.

# ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్

● శిక్షణతో ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యం పెంపు ● ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్ ● పాపులేషన్ మేనేజ్మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ ● ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష ● ఆపరేషన్ సిందూర్‌పై సమావేశంలో చర్చ... భారత సైన్యం చర్యకు అభినందనలు

● ప్రధాని మోడీ విదేశాంగ విధానం అద్భుతం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృూఎష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గ్రామస్థాయి ఉద్యోగి నుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బిల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు... కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలి అన్నారు. నేను కూడా నిత్యం కెపాసిటీ బిల్డింగ్‌పై దృూఎష్టిపెడతా...కొత్త విషయాలు నేర్చుకుంటా...టెక్నాలజీ గురించి తెలుసుకుంటా...సాంకేతిక ద్వారా పాలనలో ఎటువంటి మార్పులు తేవచ్చు అనేది తెలుసుకుంటా. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందవచ్చు. ఇది పాలనలో ఫలితాలకు ఎంతో ఉపయోపడుతుంది. సేవల్లో నాణ్యత పెరుగుతుంది అని సిఎం అన్నారు.

**వచ్చే నెల కల్లా నియోజకవర్గాల విజన్ ప్లాన్ :**

స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా... నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందించనున్నారు. అలాగే థీమాటిక్ రిపోర్ట్స్ జూన్‌కు, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పావులేషన్ మేనేజ్మెంట్ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షావులు మే 9తో పూర్తికానున్నాయి. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించారు. జీరోపావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన జనరల్ బాడీ... దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

**జనాభా సమతుల్యత లక్ష్యం :**

మరోవైవు జనాభా నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పావులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకురానుంది. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తోంది. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి... వాటి ఆధారంగా పాలసీ తీసుకురానుంది.

**ఆపరేషన్ సిందూర్‌కు అభినందనలు**

సమీక్షా సమావేశంలో ముందుగా ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగింది. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులపై సమావేశంలో ముఖ్యమంత్రి ప్రశంసించారు. పహల్గాం దాడికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందని సిఎం అన్నారు. భారత్ చర్యకు నేడు ప్రపంచ దేశాలు కూడా మద్దతుగా ఉన్నాయని సిఎం అన్నారు. మోదీ విదేశాంగ విధానం కారణంగానే ప్రపంచ దేశాల మద్దతు లభిస్తోందని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ అమలు చేసిన విధానం అద్భుతంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ప్రధాని మోదీకి, భద్రతా దళాల చర్యలకు మద్దతుగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు ఆపరేషన్ సిందూర్

● పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారత్ దీటైన జవాబు చెప్పింది ● ఉగ్రవాదంపై పోరాటంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి యావత్ జాతి మద్దతిస్తుంది ● క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలి ● సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెట్టవద్దు ● భారత సైన్యాన్ని కించపరచినా... దేశ సమగ్రతకు విఘాతం కలిగేలా పోస్టులుపెడితే కఠిన చర్యలు ● కాంగ్రెస్ లో కొందరు నాయకులు తమ వైఖరిని మార్చుకుంటే మంచిది ● హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి, పహల్గాంలో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్కరం చూసాము. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసింది. చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగకూడదు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, ఐక్యతను ప్రదర్శించాలన్నారు. దేశంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు తీవ్రంగా పరిగణించాలని, భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాస వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. పాక్ సైనిక కేంద్రాల జోలికి పోకుండా, సాధారణ పౌరులకు ఇబ్బందులు కలుగకుండా ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం మందుకు సాగడం అభినందనీయం. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజలంతా కట్టబడి ఉండాలి. భారతదేశ ఐక్యతను చాటాలని కోరారు.

ఏప్రిల్ 22వ తేదీన పెహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరిట మారణహోమం సృూఎష్టించారు. 26 మంది పర్యటకులను దారుణంగా చంపేశారు. ఈ ఘటనతో దేశం మొత్తం శోకంలో మునిగిపోయింది. హిందువా? ముస్లిమా? అని అడిగి పర్యాటకులను చంపిన విధానం దారుణం. కలిమా చదవమని హిందువా, ముస్లిమా అని గుర్తించి మరీ చంపారు. ఇలాంటి ఘాతుకానికి దేశం సరైన రీతిలో బదులివ్వాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకున్నాడు. గత రాత్ర భారత సైన్యం 9 ప్రధాన ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరపడంతో మనం ఆపరేషన్ సిందూర్ ను మొదలుపెట్టాం. 15 నుంచి 200 కిలోమీటర్ల లోపలి వరకు భారత సైన్యం వెళ్లి, ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం ఉగ్రవాదులకు భారత్ ఇచ్చిన జవాబు హర్షణీయమని పేర్కొన్నారు.

**ప్రతిసారి సహనం.. సహనం అంటూనే ఉన్నాం**

కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రమూకలు కశ్మీరీ పండిట్స్ ని చంపేశారు. అంత్యక్రియలు చేయడానికి శ్మశానానికి తీసుకువెళ్లిన వారిని కూడా చంపేశారు. హిందువుల మీద దాడి అనాదిగా జరుగుతూనే ఉంది. సరైన సమయంలో సరైన చర్య శ్రీ మోదీ గారు తీసుకున్నారు. మన ఆర్మీ చేపడుతున్న చర్యలకు మద్దతు ఇస్తున్నాం. మేమంతా మీతో ఉన్నాం. ప్రత్యేకించి యుద్ధం సమయంలో పాకిస్థాన్ కి గట్టి పాఠం నేర్పాల్సి ఉంది. గతంలో లుంబినీ పార్క్, గోకుల్ చాట్ తదితర ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఏ ఘటన జరిగినా, ఎలాంటి ఉపద్రవం ఎదురైనా– సహనం, శాంతి అంటూనే ఇంతవరకు తెచ్చుకున్నాం. ఇప్పుడు గట్టిగా గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతానికి ఆపరేషన్ సిందూర్ తిరిగి వీరత్వాన్ని నింపిందని తెలిపారు.

**సెలబ్రిటీలు సైతం బాధ్యతగా వ్యవహరించాలి**

శ్రీ మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణగదొక్కేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. మిలటరీ దళాలు యుద్ధం చేస్తున్నప్పుడు ఎవరూ, ఎక్కడా జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఆ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా పోస్టులు పెట్టవద్దు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కలా మొరగవద్దు. క్లిష్ట సమయంలో శ్రీ మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి. త్రివిధ దళాల పోరాటాన్ని కించపరచేలా, దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ఎవరు కామెంట్స్ చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ డీజీపీ గారికి సూచించాను అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారే దేశం మొత్తం గొంతుక కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారు కూడా ఈ తరుణంగా బాధ్యతగా దేశ సమగ్రత కాపాడేలా మాట్లాడాలి. పాకిస్థాన్ మీదా ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లిపోవాలి అనే మాట విషయంలో – పాకిస్థాన్ కి అనుకూలంగా మాట్లాడే కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు అని మాత్రమే చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలకు జవాబుదారీతనంగా ఉంటాను. క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలి. పాకిస్థాన్ కు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే నేను చెప్పాను. వారు తమ వైఖరి మార్చుకుంటే మంచిదే కదా.. ఇది దేశం మొత్తం చేస్తున్న యుద్ధం. ఇలాంటి సమయంలో పాకిస్థాన్ కి మద్దతుగా మాట్లాడడం తప్పు అని మాత్రమే చెప్పానని చెప్పారు.

**ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ వరకూ వచ్చాయని గుర్తుంచుకోవాలి**

ఎవరి పని వారు శ్రద్ధగా, నిబద్ధతతో జాతి ప్రయోజనాల కోసం చేసుకోవాలి. దేశాన్ని ప్రేమించాలి. ఉద్రికత్త పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో సహా అన్ని రాష్ట్రాలూ కేంద్రానికి మద్దతుగా నిలబడతాయి. ఈ రోజు మాక్ డ్రిల్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. ఎవరికి వారు బాధ్యతతో మాట్లాడాలి. సోషల్ మీడియాలో సైతం జాగ్రత్తగా ప్రవర్తించాలి. ఏ మాత్రం ఇష్టానుసారం మాట్లాడినా చట్ట ప్రకారం చర్యలుంటాయి. కేవలం ఇది సరిహద్దుల్లో జరుగుతున్న వ్యవహారం కాదు. ఆంధ్రప్రదేశ్ కు కూడా 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రమాదం ఎటు వైవు నుంచి అయినా మన మీదకు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ తీరం వరకు వచ్చాయంటే దాని అర్థం... మనకు ప్రమాదం అన్ని వైవుల నుంచి పొంచి ఉంది. కాబట్టి ప్రజలంతా నిరంతరం అప్రమత్తంగా ఉండటం ప్రధానం. అందులోనూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరింత జాగ్రత్త అవసరం అన్నారు.

# పహల్గాంలో ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య ఆపరేషన్ సిందూర్

● పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం నిజమైన నివాళిగా భావిస్తున్నాం ● ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం కావాలి ● సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించే ందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేం దుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే ఆపరేషన్ సిందూర్ అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృూఎదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలువునిచ్చారు... భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని పిలువునిచ్చారు... భారత్ మాతా కీ జై... జై జవాన్ అని మంత్రి దుర్గేష్ నినదించారు.

## క్రైస్తవుల అభివృద్ధి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రైస్తవుల అభివృూఎద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు అన్నారు. సీఎం రాష్ట్రంలోని పాస్టర్లకు ఈస్టర్ సందర్భంగా ఏడు నెలల గౌరవ వేతనం విడుదల చేసినందకు కృూఎతజ్ఞతలు తెలువుతూ బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు కృూఎతజ్ఞతలు తెలిపేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పాస్టర్లు పాల్గొన్నారు. ఈటె స్వామి దాసు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవు లకు అండగా ఉంటు ందని, పార్టీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులకు అభివృూఎద్ధి జరు గుతుందన్నారు. జూలై నుండి నవంబర్ వరకు పాస్టర్లకు 7 నెలల గౌరవ వేతనాన్ని విడుదల చేసినందకు ముఖ్యమంత్రి చంద్ర బాబు, లోకేష్‌కు ప్రత్యే కంగా కృూఎతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృూఎద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న కృూఎషిలో భాగంగానే క్రైస్తవులు అభివృూఎద్ధి చెందాలనే ఆలోచనతో అన్ని విధా లుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందిస్తు న్నారని కొనియాడారు. గౌరవం వేతనం పొందాలనుకునే పాస్టర్లకు త్వరలోనే నూతన ఎన్ రోల్ మెంట్ నోటిఫికేషన్ వస్తుం దని దానికి సంబంధించి డాక్యుమెంట్‌లు సిద్ధం చేసుకోవాలని సూచిం చారు.ఈ కార్య క్రమంలో క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ పుష్ప రాజు, చార్లెస్,రాజ శేఖర్, నూజివీడు ప్రభా కర్, బిషప్ జీవరత్నం, పాస్టర్స్ జయ రాజ్, రాజారావు, జూన్ బాబు, ఫిలిప్పీ, యేసయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజీఎస్ లాంటి వ్యవస్థలు ప్రభుత్వాలకు అవసరం

● ఏపీ ప్రభుత్వానికి అద్భుతమైన ఆలోచన ● స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ

● ఆర్టీజీఎస్ ను సందర్శించిన స్విట్జర్లాండ్ ప్రతినిధులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ వ్యవస్థ అద్భుతమని, ప్రభుత్వాలకు ఇలాంటి వ్యవస్థల అవసరం ఎంతో ఉందని స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ ను స్విట్జర్లాండ్ రాయబారి, ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్టీజీస్ ముఖ్య కార్యనిర్వహణ ాధికారి ప్రఖర్ జైన్ స్వాగతం పలికి వారికి ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకొందన్నారు. ప్రభు త్వానికి, ప్రజలకు మధ్య ఈ సంస్థ ఒక వారధిలా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరేలా ఈ సంస్థ పనిచేస్తోంద న్నారు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేలా, ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు కావాల్సిన సాంకేతిక తోడ్పాటును ఈ సంస్థ అందజేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించడానికి వీలుగా మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వ సేవల కోసం ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా కేవలం తమ సెల్ ఫోన్ లోని వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు పొందే సదుపాయం కల్పిస్తున్నా మన్నారు. ప్రస్తుతం 290 వరకు వివిధ రకాల సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తున్నామని, రాబోయే రోజుల్లో వెయ్యి రకాల సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తామని వివరించారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అర్జీలు పెట్టుకునే సదుపాయం కూడా కల్పించామన్నారు. ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఆ సేవలపైన ప్రజల్లో సంతృూఎప్తి చెందారా లేదా అనేది కూడా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి వాటికనుగుణంగా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపరుస్తున్నామన్నారు. వాతావరణ మార్పులను నిరంతరం పర్యవేక్షించేలా ఆర్టీజీఎస్ లో ప్రత్యేకంగా అవేర్ హబ్ ఏర్పాటు చేసి, వాతావరణం గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే ఏర్పాటు చేశామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పయనిస్తోందని చెప్పారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు డ్రోన్ సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వం చేస్తోందన్నారు.

## హజ్ కమిటీ ద్వారా విస్తృత సేవలు



ఏఫీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రికులకు అవసరమైన వివిధ సేవలను విస్తృూఎతంగా అందించాలని కూటమి ప్రభుత్వం కృూఎతనిశ్చయంతో ఉందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం వెలగవూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో ఉన్న మైనార్టీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన హాజీ షేక్ హసన్ భాష మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు కు చెందిన షేక్ హసన్ భాషను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హజ్ కమిటీ చైర్మన్ గా నియమించిన విషయం తెలిసిందే. హజ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన, వెళ్తున్న యాత్రికులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, హజ్ కమిటీ ద్వారా యాత్ర పూర్తి అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తూ ఉండాలని హజ్ కమిటీ చైర్మన్ కు మంత్రి ఫరూక్ సూచించారు. మిగిలిన దశల్లో హజ్ కు వెళ్లే వారి పర్యటనలకు సంబంధించిన వివరాలను, ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై మైనారిటీ శాఖ అధికార యంత్రాంగం, హజ్ కమిటీకి సంబంధించిన బృూఎందం సంయుక్తంగా కార్యాచరణ బద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా, మంత్రి ఫరూక్ సలహాలు సూచనలతో హజ్ కమిటీ ద్వారా విస్తృూఎత కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## పిడుగులతో కూడిన వర్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భిన్న వాతావరణ పరిస్థితుల్లో గురువారం (08-05-25) రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మరోవైవు రేవు గరిష్ట ఉష్ణోగ్రతలు 40డి - 42డి మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, శుక్రవారం నుంచి ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 28 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యకొంపలులో 86మిమీ, రామచంద్రపురంలో 73.5మిమీ, కొత్తపేటలో 64.5మిమీ, శ్రీకాకుళం జిల్లా నివగాంలో 52మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 48.7మిమీ, కాకినాడ జిల్లా పెద్దాపురంలో 44 మిమీ, తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో 42.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. బుధవారం వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురంలో 40.7డి, నంద్యాల జిల్లా గుల్లదుర్తి, కర్నూలు జిల్లా నేమకల్లులో 40.6డి, పల్నాడు జిల్లా కాకానిలో 40.2డి చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.

## కృష్ణా జిల్లా సముద్ర తీరంలో హై అలర్ట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఇవాళ జరిగిన ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో పాకిస్తాన్ నుంచి ప్రతీకార దాడులు, చొరబాట్లు జరగవచ్చన్న నిఘా వర్గాల హెచ్చరికలతో ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా తీరాన్ని అప్రమత్తం చేస్తున్నారు. తీర ప్రాంతాల నుంచి తీవ్రవాదులు చొరబడే అవకాశం ఉండటంతో నేవీ మెరైన్ పోలీసు స్టేషన్లను హైఅలర్ట్ చేస్తోంది. దీంతో పాటు తీర గ్రామాల్లోనూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత కృూఎష్ణా జిల్లాలోని సముద్ర తీరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో కేంద్రం తీర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. సముద్ర మార్గంలో ఉగ్రవాదులు జిల్లాలోకి రాకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కృూఎష్ణా జిల్లాలో 110 కిమీ సముద్రతీరం ఉంది. దీని గుండా ఉగ్రవాదులు దేశంలోకి ప్రవేశించకుండా గస్తీ పెంచారు. మరోవైవు కృూఎష్ణాజిల్లా పరిధిలో 3 మెరైన్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో పాలకాయతిప్ప (కోడూరు మండలం), గిలకలదిండి (మచిలీపట్నం), ఒర్లగొందితిప్ప (కృూఎత్తివెన్ను మండలం) మెరైన్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 150 మంది సిబ్బంది ఉన్నారు. ప్రతి సముద్ర తీర గ్రామంలో మెరైన్ పోలీసులతో పాటు రెండు డ్రోన్ కెమెరాల్తో పహారా కాస్తున్నాయి. అదే సమయంలో తీర గ్రామాల ప్రజలను మెరైన్ పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. మచిలీపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రస్తుతం మెరైన్ బోట్లు వినియోగంలో లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి కొత్త బోట్లను రప్పిస్తున్నారు.

## పాకిస్థాన్‌పై యుద్ధానికి మేం వ్యతిరేకం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ సింధూర్ తో పహల్గాం ఉగ్రదాడికి భారత్ ధీటైన బదులిచ్చింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 ఉగ్ర స్థావరాలపై లక్ష్యంగా దాడులు జరపగా.. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. భారత సైన్యం పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రజలు జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ, సోషల్ మీడియాలో దేశ భక్తి సందేశాలతో పోస్టులు పెడుతున్నారు. ఈ దాడి యుద్ధానికి శ్రీకారం చుట్టినట్లే అయినా, ప్రజల ఆశయమైతే పాక్‌పై తగిన ప్రతీకారం తీసుకోవాలని భావిస్తున్నారు. అయితే ఉగ్రవాదులపై భారత ఆర్మీ చేపట్టిన చర్యల పట్ల సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో ఇండియాన్ ఆర్మీకి అభినందలు తెలువుతూ పోస్ట్ లు చేస్తున్నారు నెటిజన్స్. అలాగే పలువురు సినీ తారలు సైతం భారత ఆర్మీకి సెల్యూట్ అంటూ పోస్ట్ లు చేస్తున్నారు. కానీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) నేత నారాయణ పాక్ పై యుద్ధానికి వ్యతిరేకంగా ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉగ్రవాదులపై దాడిని తాము సమర్థిస్తున్నామని .. కానీ పాకిస్తాన్‌తో యుద్ధాన్ని మాత్రం సమర్థించలేమంటూ నారాయణ వ్యాఖ్యానించారు. భారత ఆర్మీ ఉగ్రవాదులను ఎదుర్కొనేలా శిక్షణ పొందిందని, పాక్‌పై యుద్ధానికి కాదని అన్నారు. ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ముందడుగు వేయాలి కానీ దేశాల మధ్య యుద్ధం అంతిమ పరిష్కారం కాదని తెలిపారు.

## మేమంతా అండగా ఉన్నాం : జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ సిందూర్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. హేయమైన పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత రక్షణ దళాలు ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించాయి. ఇటువంటి సమయాల్లో, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, పౌరులను రక్షించడంలో దేశం అచంచలమైన బలాన్ని ఇటువంటి అనివార్యమైన చర్యలు ప్రతిబింబిస్తాయి. మేమంతా మీకు అండగా ఉంటాం. జై హింద్, అని జగన్ మోహన్ రెడ్డి తన సందేశంలో తెలిపారు.





# భారత్ అనూహ్య

# ఆపరేషన్ సింధూర్

## పహల్గాం దాడికి బదులు చెప్పిన భారత్ సర్కార్

## ఆగ్రహంతో ఊగిపోతున్న పాక్ పరివారం

**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో భారత ఆర్మీ మంగళవారం అర్థరాత్రి "ఆపరేషన్ సిందూర్" పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి.. 80 మంది ముష్కరులను అంతమొందించింది. వీరిలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు కూడా ఉన్నారు. ఈ ఆపరేషన్ పలు దేశాలలో చర్చకు దారి తీసిందనటంలో సందేహం లేదు. మరినప్పి వివరాలలోకి వెళితే...**

ఆపరేషన్ సిందూర్ తో పహల్గాం దాడికి బదులు చెప్పిన భారత్! ఆపరేషన్ సింధూర్ అనే కోడ్ నేమ్తో భారత ప్రభుత్వం చేపట్టిన గోప్యమైన సైనిక చర్య, దేశ భద్రత విషయంలో ప్రభుత్వ ధృఢ సంకల్పానికి నిదర్శనం. ఈ ఆపరేషన్ పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పి ఓ కె ) సహా పాక్ లోపల ఉన్న తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యంగా సాగింది. ఉగ్రవాద దాడుల నేపథ్యం, పుల్వామా తరహా దుర్మార్గాలు, భారత్పై అసాధారణమైన దాడుల తర్వాత భారత ప్రభుత్వం మౌనంగా ఉండకూడదని నిర్ణయించుకుంది. ప్రధానమంత్రి కార్యాలయం, రక్షణ మంత్రిత్వ శాఖ, మరియు రా సంయుక్తంగా ఈ చర్యకు పునాదులు వేసాయి. ఇది మే 7,రాత్రి 1.44 గంటల సమయం నుండి ఉదయం వరకు సాగింది. శత్రువులు అణచివేయబడిన స్థితిలో ఉండేలా వ్యూహం రూపొందించారు. ఇందులో పారా స్పెషల్ ఫోర్సెస్, గర్వాల్స్ రైఫిల్స్, గరిడ్స్, ఎయిర్ ఫోర్స్ ఎస్పెషల్ సక్సెస్ వింగ్ పాల్గొన్నాయి.మొత్తం తొమ్మిది దాడులు జరిగాయి. ఈ దాడిలో చాలామంది మంది ఉగ్రవాదులు మృతి చెందారు.

**ఆపరేషన్ సిందూర్ తో భారత దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు** వ్యక్తమవుతున్నాయి. 1971 యుద్ధం తర్వాత తొలిసారిగా భారత త్రివిధ దళాలు ఈ యుద్ధంలో ఉమ్మడిగా పాల్గొన్నాయి. ఈ ఉమ్మడి దాడుల ఫలితంగా పాక్ కి గట్టి గుణపాఠం చెప్పినట్టయింది. మొత్తం 9 ఉగ్రవాద స్థావరాలపై ఏక కాలంలో భారత్ దాడి జరిపింది. ఇది ఆషామాషీ దాడి కాదు. పక్కా వ్యూహంతో పాక్ పై భారత్ చేసిన దాడి. ఈ దాడి గురించి కీలకమైన 5 విషయాలు ఇవే.

**తెల్లవారుఝామున 1.44 గంటలకు..**

తెల్లవారితే భారత్ లో యుద్ధ వాతావరణానికి సంబంధించిన మాక్ డ్రిల్ ఉంటుందనే విషయం అందరికీ తెలుసు. అయితే రాత్రికి రాత్రే పాక్ లోని 9 స్థావరాలలో బాంబుల మోత మోగుతుందని ఎవరూ ఊహించలేదు. అంత పగడ్బందీగా, పక్కా ప్రణాళికతో, అత్యంత రహస్యంగా ఆపరేషన్ సిందూర్ ని మొదలు పెట్టి ముగించింది భారత్. సరిగ్గా తెల్లవారుఝామున ఒంటిగంటా 44 నిముషాలకు అటాక్ మొదలైంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉగ్రమూలాలు ఉన్న 9 స్థావరాలపై దాడులు జరిగాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సమన్వయంతో ఈ దాడులు జరిగాయి. ఉగ్రవాదుల మౌలిక సదు-పాయాల లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్టు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

**వార్ హెడ్ లు..**

వాయుసేన వార్ హెడ్ లతో 9 స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాంబుల మోత మోగించింది. ప్రత్యర్థి విమాన దాడులకు తెగబడటానికి ప్రయత్నించడంతో లేజర్ గైడెడ్ మిసైల్స్ లో ఆ విమానాలను తుత్తునియలు చేశారు. ఇందులో ప్రెసిషన్-గైడెడ్ మందుగుండు సామగ్రి, కామికేజ్ డ్రోన్లు ఉపయోగించారు. ఈ వార్హెడ్ లు అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఢీకొట్టి నాశనం చేశాయి.

**ఉగ్ర సంస్థ నాలుగు స్థావరాలు ఖతం..**

జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన నాలుగు స్థావరాలు ఆపరేషన్ సిందూర్ లో ధ్వంసమయ్యాయి. బహవల్ పూర్ లోని మర్కజ్ సుభాన్ అల్లా, టెహ్రా కలాన్ లోని సర్జల్, కోట్లిలోని మర్కజ్ అబ్బాస్, ముజఫరాబాద్ లోని సయ్యద్నా బిలాల్ శిబిరాలపై దాడి జరిగింది. మరో ఉగ్ర సంస్థ లష్కర్-ఎ-తోయిబా కి చెందిన మూడు స్థావరాలను కూడా భారత్ లక్ష్యంగా చేసుకుంది. మురిద్కేలోని మ-ర్కజ్ తైబా, బర్నాలాలోని మర్కజ్ అహ్లే హదీత్, ముజఫరాబాద్ లోని ష్వాయ్ నల్ల శిబిరంపై బాంబుల వర్షం కురిపించింది. ఇక మిగిలిన రెండు హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థకు చెందిన స్థావరాలు. కోట్లిలోని మకాజ్ రహీల్ షాహిద్, సియాల్ కోట్ లోని కీలకమైన మెహమూనా జోయా స్థావరాలను భారత్ టార్గెట్ చేసుకుంది.

***ఆపరేషన్లో భాగంగా***

***ఇండియా టార్గెట్ చేసిన 9 ప్రాంతాలివే:***

*1. మర్కజ్ సుభాన్ అల్లా బహవల్పూర్*
*2. మర్కజ్ తైబా, మురిద్కే*
*3. సర్జల్ / టెహ్రా కలాన్*
*4. మెహమూనా జోయా ఫెసిలిటీ, సియాల్కోట్,*
*5. మర్కజ్ అహ్లే హదీస్ బర్నాలా, భింబర్*
*6. మర్కజ్ అబ్బాస్, కోట్లి,*
*7. మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి జిల్లాలో ఉంది,*
*8.ముజఫరాబాద్లోని షావాయి నల్లా క్యామ్*
*9. మర్కజ్ సయ్యద్నా బిలాల్*

**అవి మన లక్ష్యం కాదు..**

భారత్ చేసిన దాడిలో పాకిస్తాన్ సైనిక స్థావరాలు, జనావాసాలు లక్ష్యంగా లేవని సైన్యం ప్రకటించింది. ఈ ఆపరేషన్ లక్ష్యం పాక్ పౌరులు ఏమాత్రం కాదని తెలిపింది. కేవలం పాక్ లోని ఉగ్రవాద శిబిరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడి చేసింది. ఉగ్ర మూకల కదలికలపై మనకు కచ్చితమైన సమాచారం ఉందనే సందేశాన్ని పాక్ కి పంపించినట్టయింది.

ఆపరేషన్ సిందూర్ అనే పేరుని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించారని అంటున్నారు. ఈ ఆపరేషన్ మొత్తాన్ని ఆయన పరిశీలించారు. ఎప్పటికప్పుడు పురోగతి అడిగి తెలుసుకున్నారు. అర్థరాత్రి నుంచి ఆయన దాడుల పురోగతిని పర్యవేక్షించారు. ఇక మిషన్ ముగిసిన అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, అమెరికా జాతీయ కార్యదర్శి మార్కో రూబియోతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ గురించి వివరించి, అంతర్జాతీయ తీవ్ర వాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని తేల్చి చెప్పారు.

'ఆపరేషన్ సింధూర్' పేరే ఎందుకు ?

ఈ పేరు పెట్టడానికి అసలు కారణం పహల్గామ్ ఉగ్రదాడి. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో మొత్తం 28 మందిని పాకిస్తాన్ ఉగ్రవాదులు అతి దారుణంగా మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఈ ఉగ్రవాద దాడిలో 26 ఏళ్ల ఓ నేవీ అధికారి వినయ్ మరణించాడు. అతడిని పెళ్లి జరిగిన కేవలం ఐదు రోజులకే టెర్రరిస్టులు అతి కిరాతకంగా హత్య చేశారు. భర్త వినయ్ మృతదేహం వద్ద గుండెలవిసేలా భార్య హిమాన్షి ఏడుస్తున్న ఫొటో దేశం మొత్తాన్ని కదిపేసింది. ఈ ఉగ్రదాడిలో హిమాన్షితో పాటు చాలా మంది మహిళలు తమ భర్తలను కోల్పోయారు. ఇందుకు ప్రతీకారంగానే భారత్ 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాకిస్తాన్పై దాడి చేసినట్లు తెలుస్తోంది. పాక్పై భారత్ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టినందుకు పహల్గాం బాధితులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ యుద్ధం మొదలు కావడమే భారత్ ఉగ్రవాదులను గురిగా సాగడం యావత్ దేశాన్ని హర్షం వ్యక్తం చేసేలా చేసింది. పహల్గాం దాడిలో అసువులు బాపిన వారి కుటుంబాలు కూడా ఈ భారతీయ చర్య పట్ల ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసారు.

రాజకీయ ప్రతిస్పందన : భారత ప్రభుత్వం ఈ దాడుల వివరాలను అధికారికంగా ప్రకటించలేదు. కానీ మానవ హక్కుల ఉల్లంఘనల పేరిట పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలపై భారత్ అంతర్జాతీయంగా ధైర్యంగా స్పందించింది. దాడుల విజయంతో మోడీ నాయకత్వంపై దేశవ్యాప్తంగా విశ్వాసం పెరిగింది.

అంతర్జాతీయ ప్రతిస్పందన - అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలు భారత హక్కులను సమర్థించాయి. యునైటెడ్ నేషన్స్ మాత్రం మౌనంగా ఉంది. చైనా పాక్షికంగా పాకిస్తాన్కు మద్దతు తెలిపినా, తాను నేరుగా వ్యతిరేకించలేదు.

ఆపరేషన్ సింధూర్ భారత ఆర్మీ సాంకేతిక పరిజ్ఞానం, వ్యూహాత్మక చతురతకు నిదర్శనం. ఇది పాకిస్తాన్కు స్పష్టమైన సందేశాన్ని పంపింది - భారత భద్రతను ఆటవికంగా ఎదుర్కొంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి. ఇది భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పటిష్టమైన మైలురాయిగా నిలిచింది.

**తేజస్విని**
**హైదరాబాద్**






| SERIAL | CAMPS |
|---|---|
| 1. | SAWAI NALA |
| 2. | SYED NA BILAL |
| 3. | MASKAR-E-AQSA |
| 4. | CHELABANDI |
| 5. | ABDULLAH BIN MASOOD |
| 6. | DULAI |
| 7. | GARHI HABIBULLAH |
| 8. | BATRASI |
| 9. | BALAKOT |
| 10. | OGHI |
| 11. | BOI |
| 12. | SENSA |
| 13. | GULPUR |
| 14. | KOTLI |
| 15. | BARALI |
| 16. | DUNGI |
| 17. | BARNALA |
| 18. | MEHMOONA JOYA |
| 19. | SARJAL |
| 20. | MURIDKE |
| 21. | BAHAWALPUR |







# చెన్నైకి మూడో విజయం

## కీలక మ్యాచ్ లో కోల్కతా నైట్ రైడర్స్ ఓటమి

## 2 వికెట్ల తేడాతో విజేతగా చెన్నై సూపర్ కింగ్స్



కోల్కతా: ఐపీఎల్ 18 సీజన్ లో కీలక మ్యాచ్ లో కోల్కతా నైట్రైడర్స్ ఓటమి పాలైంది. ఈడెన్ గార్డెన్ వేదికగా జరిగిన మ్యాచ్ లో కోల్కతాపై చెన్నై సూపర్ కింగ్స్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో 12 మ్యాచ్ ల్లో ఆరో ఓటమిని ఎదుర్కొన్న కోల్కతా ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. తొలుత కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. డెవాల్డ్ బ్రెవిస్ (52బీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబె (45బీ 40 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు) రాణించాడు. తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడిన ఉర్విల్ పటేల్ (31బీ 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సు) ఆకట్టుకున్నాడు. ధోనీ (17లిబీ 18 బంతుల్లో 1 సిక్స్) చివర్లో కీలక పరుగులు చేశాడు. కోల్కతా బౌలర్లలో వైభవ్ అరోరా 3, వరుణ్ చక్రవర్తి 2, హర్షిత్ రాణా 2, మొయిన్ అలీ ఒక వికెట్ తీశారు. ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన చెన్నైకి 12 మ్యాచ్లో ఇది మూడో విజయం.

కోల్కతా బ్యాటర్లలో ఓపెనర్ రహ్మానుల్లా (11) త్వరగానే నిష్క్రమించగా.. సునీల్ నరైన్ (26బీ 17 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా.. ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. కెప్టెన్ అజింక్య రహానె (48బీ 33 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సు) రాణించాడు. ఆండ్రీ రస్సెల్ (38బీ 21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సు) మెరుపులు మెరిపించాడు. మనీశ్ పాండే (36లిబీ 28 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ (4/31) మెరిశాడు. అన్షుల్ కాంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

**బ్రెవిస్ విధ్వంసం.. ఒకే ఓవర్లో 30 పరుగులు**

వైభవ్ అరోరా వేసిన 11వ ఓవర్లో డెవాల్డ్ బ్రెవిస్ శివాలెత్తిపోయాడు. 3 ఫోర్లు, 3 సిక్సర్లు సహా 30 పిండుకున్నాడు. ఈ ఒక్క ఓవర్తో మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. అప్పటి వరకు ఓటమి ఖాయమనుకున్న సీఎస్కే ఒక్కసారిగా గెలుపు ట్రాక్లోకి వచ్చింది.బ్రెవిస్ 20 బంతుల్లో 50 పరుగులు పూర్తి చేశాడు.

# చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా



ెటరన్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్లో సీఎస్కే తరఫున ఆల్టైమ్ లీడింగ్ వికెట్ టేకర్గా అవతరించాడు. ఐపీఎల్ 2025లో భాగంగా కేకేఆర్తో ఇవాళ (మే 7) జరుగుతున్న మ్యాచ్లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్లో తన కోటా 4 ఓవర్లు వేసిన జడేజా కీలకమైన రహానే వికెట్ తీశాడు. సీఎస్కే తరఫున లీడింగ్ వికెట్ టేకర్గా అవతరించే క్రమంలో జడేజా డ్వేన్ బ్రావోను అధిగమించాడు. ఐపీఎల్లో జడేజా సీఎస్కే తరఫున 184 మ్యాచ్లో 141 వికెట్లు సాధించగా.. బ్రావో 116 మ్యాచ్లో 140 వికెట్లు తీశాడు.

**ఐపీఎల్లో సీఎస్కే తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు..**

141 - రవీంద్ర జడేజా (184 మ్యాచ్లు)
140 - డ్వేన్ బ్రావో (116 మ్యాచ్లు)
95 - ఆర్ అశ్విన్ (104 మ్యాచ్లు)
76 - దీపక్ చాహర్ (76 మ్యాచ్లు)
76 - ఆల్బీ మోర్కెల్ (78 మ్యాచ్లు)
60 - శార్దూల్ ఠాకూర్ (57 మ్యాచ్లు)
58 - మోహిత్ శర్మ (48 మ్యాచ్లు)

మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నామమాత్రపు స్కోర్కే పరిమితమైంది. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. నూర్ అహ్మద్ 4 వికెట్లు తీసి కేకేఆర్ను దెబ్బేశాడు. అన్షుల్ కంబోజ్, జడేజా తలో వికెట్ తీశారు. కేకేఆర్ ఇన్నింగ్స్లో రహానే (48), మనీశ్ పాండే (36 నాటౌట్), రసెల్ (38) ఓ మోస్తరు స్కోర్లు చేయగా.. సునీల్ నరైన్ 26, గుర్బాజ్ 11, రఘువంశీ 1, రింకూ సింగ్ 9 పరుగులు చేసి ఔటయ్యారు.

కాగా, ఈ సీజన్లో సీఎస్కే కథ ముగిసిన విషయం తెలిసిందే. ఆ జట్టు ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ప్రస్తుతం ఆ జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఈ సీజన్లో ఆడిన 11 మ్యాచ్లో రెండే విజయాలు సాధించింది.

కేకేఆర్ విషయానికొస్తే.. ఈ జట్టు ప్లే ఆఫ్స్ బెర్త్ కోసం ఇంకా పోటీలో ఉంది. ప్రస్తుతం ఆ జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్లో 5 విజయాలతో 11 పాయింట్లు సాధించింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఓ పాయింట్ వచ్చింది. కేకేఆర్ ఈ మ్యాచ్తో కలుపుకుని ఆడాల్సిన మూడు మ్యాచ్లో గెలిస్తే ప్లే ఆఫ్స్ రేసులో ఉంటుంది.

# భారత్-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత..

## ఐపీఎల్ 2025 ప్రభావం చూపిస్తుందని ప్రచారం..

## ఐపీఎల్ మ్యాచ్లపై ఎటువంటి ప్రభావం ఉండదు: బీసీసీఐ



ఐపీఎల్ 2025పై ఎఫెక్ట్! పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్- పాకిస్తామ్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భారత్ లో జరుగుతున్న ఇండియన్ ప్రిమియర్ లీగ్ పై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతుంది. రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే.. దాని ప్రభావం ఐపీఎల్ పై పడుతుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో కూడా ఇలాంటి పరిణామాలు జరిగినప్పటికీ.. ఎప్పుడు కూడా క్యాష్ రిచ్ లీగ్ పూర్తిగా రద్దు కాలేదు.. మే 25వ తేదీ వరకు జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ కొనసాగుతుందని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుత పరిస్థితులు ఐపీఎల్ మ్యాచ్లపై ఎటువంటి ప్రభావం చూపవని బీసీసీఐ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందన్నారు.అయితే, భారత్ లో 2008లో ప్రారంభమైన ఐపీఎల్ సక్సెస్ ఫుల్ గా కొనసాగుతుంది. 2009లో ఇండియాలో లోక్సభ ఎన్నికల ఉండటంతో భద్రతా పరమైన సమస్యలు వస్తాయని చెప్పడంతో తొలిసారి దక్షిణాఫ్రికాలో లీగ్ నిర్వహించారు. ఆ తర్వాత 2014 సీజన్లో మరోసారి లోక్సభ ఎన్నికలు ఉన్నందున ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు మొదటి దశ షెడ్యూల్ యుఏఈ లో జరిగింది.. అనంతరం మే 2 నుంచి తిరిగి భారతదేశానికి వచ్చింది. అలాగే, 2020లో కరోనా మహమ్మారి కారణంగా ఈ టోర్నమెంట్ను మరోసారి యుఏఈ కి మార్చారు.ఇక, 2021లో ఐపీఎల్ టోర్నమెంట్ భారతదేశంలో జరిగింది. కేవలం, ఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై, చెన్నై నాలుగు వేదికలలో మాత్రమే కొనసాగింది. 2022లో కూడా ప్రేక్షకులు లేకుండానే ఈవెంట్ కొనసాగింది భారత్ లో.. ముంబై, పూణే, కోల్కతా, అహ్మదాబాద్ నాలుగు వేదికలలో మాత్రమే జరిగింది. అయితే, కరోనా తగ్గిపోవడంతో 2023 నుంచి ఐపీఎల్ మళ్ళీ భారతదేశం మొత్తం నిర్వహిస్తున్నారు.. ఇప్పుడు పాకిస్తాన్ తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా పరమైన ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టారు.కాగా, 'ఆపరేషన్ సిందూర్'లో భారత సాయుధ దళాలు సమన్వయంతో పాకిస్తాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయి. భారత దళాలు పాకిస్తాన్లోని బహవల్పూర్, మురిద్కే, సియాల్కోట్లోని కీలక ప్రదేశాలతో సహా మరో నాలుగు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని నాశనం చేశాయి. జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా, హిజ్బుల్ ముజాయిదీన్ స్థావరాలపై దాడులు చేసి సుమారు 80 మందికి పైగా టెర్రరిస్టులను హతం చేసింది.

# టెస్ట్ క్రికెట్ కు రోహిత్ శర్మ రిటైర్మెంట్

**టీ20, వన్డేల్లో తనదైన ముద్ర వేసిన రోహిత్**

**రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ అంతంత మాత్రమే**



టీమిండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తన రిటైర్మెంట్ తక్షణమే అమల్లోకి వస్తుందని ఇన్స్టాగ్రామ్ స్టోరీలో పోస్టు పెట్టాడు. టెస్ట్ ఫార్మాట్లో దేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు తాను గర్వపడుతున్నానని, ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు దూరమైన హిట్మ్యాన్.. వన్డేల్లో మాత్రం కొనసాగనున్నాడు. అయితే టీ20, వన్డేల్లో తనదైన ముద్ర వేసిన రోహిత్.. టెస్టుల్లో మాత్రం అంతగా రాణించలేదు. హిట్మ్యాన్ టెస్ట్ కెరీర్ అంతంత మాత్రమే అని చెప్పాలి.

రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్లో 67 మ్యాచ్లు ఆడి 40.57 సగటుతో 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 212. 2013లో కోల్కతా వేదికగా వెస్టిండీస్పై హిట్మ్యాన్ టెస్ట్ అరంగేట్రం చేశాడు. తొలి ఇన్నింగ్స్లోనే 177 పరుగులు చేసి ఔరా అనిపించాడు. అయితే ఆ జోరును కొనసాగించలేకపోయాడు. ఎంఎస్ ధోనీ నాయకత్వంలో 2019లో ఓపెనర్గా ప్రమోషన్ అందుకోవడం రోహిత్ టెస్ట్ కెరీర్లో టర్నింగ్ పాయింట్ అయింది. ఓపెనర్గా తొలి సిరీస్లోనే రెండు సెంచరీలు బాదాడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా గడ్డలపై సెంచరీలు చేశాడు. 2022లో విరాట్ కోహ్లీ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న హిట్మ్యాన్.. టీమిండియాను డబ్ల్యూటీసీ 2023 ఫైనల్కు చేర్చాడు. అయితే టైటిల్ మాత్రం అందించలేకపోయాడు.

ఇటీవలి కాలంలో రోహిత్ శర్మ ప్రదర్శన దారుణంగా ఉంది. గత 10 టెస్ట్ మ్యాచ్లో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. బోర్డర్ గవాస్కర్ 2025 ట్రోఫీలో అయితే దారుణంగా విఫలమయ్యాడు. 5 ఇన్నింగ్స్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్, కెప్టెన్గా విఫలమైన రోహిత్.. ఐదవ టెస్ట్ మ్యాచ్లో స్వయంగా జట్టు నుంచి తప్పుకున్నాడు. అప్పుడే రోహిత్పై తీవ్ర విమర్శలు వచ్చాయి. హిట్మ్యాన్ రిటైర్మెంట్ ప్రకటిస్తారని అంతా భావించారు.అయితే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంతో ఇంగ్లండ్ పర్యటనలో ఆడుతాడని అందరూ అందుకున్నారు. భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ను తప్పించారని ఈరోజు ఉదయం వార్తలు చక్కర్లు కొట్టాయి. సాయంత్రానికే రిటైర్మెంట్ ఇచ్చి అందరికి షాక్ ఇచ్చాడు. రోహిత్ 24 టెస్టో భారత జట్టుకు సారథిగా వ్యవహరించాడు. ఇందులో 12 మ్యాచ్లో భారత్ విజయం సాధించగా.. 9 మ్యాచ్లో ఓడింది. ఇక మూడు మ్యాచ్లు డ్రా అయ్యాయి.

# ఆర్య @ 21 ఇయర్స్



అల్లు అర్జున్ హీరోగా, అనూ మెహతా హీరోయిన్ గా తెరకెక్కిన చిత్రం 'ఆర్య'. ఈ మూవీ ద్వారా సుకుమార్ దర్శకునిగా పరిచయమయ్యారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై 'దిల్' రాజు నిర్మించిన ఈ సినిమా 2004 మే 7న విడుదలైంది. ఈ చిత్రం విడుదలై నేటికి 21 ఏళ్లు అయ్యాయి. అల్లు అర్జున్ లైఫ్ ఛేంజింగ్ మూవీగా ఆర్య నిలిచింది. 2004 మే 7, న 'ఆర్య' మార్నింగ్ షో పడింది, ఇదేదో ఫీల్ మై లవ్ అంటున్నారు ఏంట్రా కొత్తగా? హీరో క్యారెక్టర్ ఇలా ఉంది ఏంటి? అంటూ డివైడ్ టాక్. 'వన్‌సైడ్ లవ్' కాన్సెప్ట్ కొత్త కావడంతో ప్రేక్షకులు వన్‌సైడ్ రిజల్ట్ ఇవ్వలేకపోయారు. అయితే ఇదంతా మొదటి రెండు రోజుల సంగతే. ఆ తరువాత కట్‌చేస్తే 125 రోజులు ప్రదర్శితమై, టాలీవుడ్‌లో ట్రెండ్ సెట్ చేసింది. 2003 నవంబర్ 19న సినిమా లాంఛనంగా ప్రారంభమైన 'ఆర్య'ను 120 రోజుల్లో పూర్తి చేశారు సుకుమార్. దేవిశ్రీ ప్రసాద్ 'ఫీల్ మై లవ్' అంటూ ప్రతి ప్రేమికుడు ఆ ప్రేమను ఫీలయ్యేలా చేయడమే కాదు, 'తకదిమితోం' అంటూ చిందులు తొక్కించారు. 'అ అంటే అమలాపురం.. ఆ అంటే ఆహాపురం' అంటూ అక్షరమాలకు కొత్త అర్థం చెప్పినా దేవికే చెల్లింది. ఇక అలా రూ.4 కోట్లతో నిర్మించి రిలీజ్ చేస్తే డివైడ్ టాక్ తో మొదలై బ్లాక్ బస్టర్ అయ్యి, ఫుల్ రన్‌లో రూ.30 కోట్లు వసూలు చేసింది. ఇక మలయాళంలో డబ్ చేసి విడుదల చేస్తే.. రూ.35 లక్షల వరకూ వసూలు చేసి అల్లు అర్జున్‌కు మల్లు అర్జున్ అనే పేరు కూడా సంపాదించి పెట్టింది.

# హిట్టుకొట్టినా వెయిటింగ్ ఎందుకు?





రెండేళ్ల క్రితం నా సామిరంగ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు నాగార్జున. ఆ సినిమాను విజయ్ బిన్ని డైరెక్ట్ చేశారు. అతను సొంత కథతో వస్తే రీమేక్ సినిమా ఇచ్చి ప్రాజెక్ట్ హిట్ అందుకున్నారు. ఐతే నా సామిరంగ తర్వాత నాగార్జున నెక్స్ట్ సినిమా విషయంలో జాప్యం చేస్తున్నారు. ఈ గ్యాప్ ఎందుకన్నది తెలియదు కానీ అక్కినేని ఫ్యాన్స్ మాత్రం అప్సెట్ లో ఉన్నారు. ఇక మరోపక్క విక్టరీ వెంకటేష్ కూడా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ డూపర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమా తర్వాత ఏం చేస్తారు అన్నది ఇప్పటివరకు క్లారిటీ రాలేదు. ఒకటి రెండు కథలు హోల్డ్ లో పెట్టారని టాక్. వెంకటేష్ సాటిస్ఫైడ్ గా లేరని టాక్. యువ హీరోలేమో ఒక పక్క సినిమా వెంట సినిమా చేస్తూ వెళుతుంటే ఇన్నేళ్ల అనుభవం ఉన్న ఈ స్టార్స్ ఇద్దరు నెక్స్ట్ సినిమా కోసం చాలా టైం తీసుకుంటున్నారు. ఐతే అదేదో సామెత ఉన్నట్టు ఆలస్యం అమృతమే కానీ ఆ తర్వాత విషం కూడా అయ్యే ఛాన్స్ ఉంది. తీరా రెండేళ్లు అలా గ్యాప్ తీసుకుని అంచనాలకు తగిన సినిమాతో రాకపోతే ఫ్యాన్స్ డిజప్పాయింట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. మరి ఆ విషయంలో వెంకీ, నాగ్ ఏం ఆలోచిస్తున్నారో తెలియదు కానీ వారి నెక్స్ట్ సినిమా అప్‌డేట్ కోసం మాత్రం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఐతే వారి వెర్షన్ ఏంటంటే ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా చేసి ఫ్యాన్స్ ని నిరాశపరచడం కన్నా మంచి బ్లాక్ బస్టర్ కథతో రావాలని చూస్తున్నారు. ఐతే ఆ డెసిషన్ మేకింగ్ త్వరగా చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# గ్లోబల్ ప్రమోషన్స్ లో 'కన్నప్ప'

విష్ణు మంచు తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ను ఓ మైలు రాయి చిత్రంగా మలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కెట్‌ను స్టడీ చేస్తూ గ్లోబల్‌గా ప్రమోట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. విష్ణు మంచు నటించిన ఈ హిస్టారికల్ మూవీ ప్రమోషన్స్‌ను అమెరికా నుంచి ప్రారంభించబోతున్నారు. కన్నప్ప యుఎస్ఎ టూర్ మే 8న న్యూజెర్సీలో ప్రారంభం కానుంది. అక్కడ విష్ణు నార్త్ బ్రున్స్‌విక్‌లోని రీగల్ కామర్స్ సెంటర్‌లో అభిమానులతో ముచ్చటించనున్నారు. మే 9న



డల్లాస్‌కు బయలుదేరి వెళ్లి సాయంత్రం 7 గంటలకు గెలాక్సీ థియేటర్స్ గ్రాండ్‌స్కేప్, ది కాలనీ, టెక్సాస్ లో ప్రేక్షకులతో సందడి చేయనున్నారు. ఈ పర్యటన మే 10న శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ముగుస్తుంది. అక్కడ ఆయన ఉదయం 10:30 గంటలకు సినీ లాంజ్ ఫ్రీమాంట్ 7 సినిమాస్‌ను సందర్శిస్తారు. ఈ చిత్రం ఓవర్సీస్ విడుదలను వాసారా చూసుకుంటోంది. అనంతరం ఇండియాకు తిరిగి రానున్న విష్ణు.. దేశంలోని పలు నగరాల్ని చుట్టి రానున్నారు. ఆధ్యాత్మిక తీర్థయాత్రలు, అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి, అన్ని ప్రాంతాల మీడియాతో విష్ణు మంచు ఇంటరాక్ట్ కానున్నారు. 'కన్నప్ప' నుంచి వచ్చిన భక్తి గీతం "శివా శివా శంకరా" విడుదలైనప్పటి నుంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయిన సంగతి తెలిసిందే.

# '23' హానెస్ట్ ఫిల్మ్ ని సపోర్ట్ చేయాలి

దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ... ఐదేళ్ల క్రితం ఇదే వేదిక మీద మల్లేశం ప్రీ రిలీజ్ ఈవెంట్



చేశాం. ఈ వేడుకకు నన్ను ఇన్వైట్ చేసిన రాజ్ కి థాంక్యూ. నా కెరీర్ కి కొత్త ఊపిరినిచ్చిన వ్యక్తి రాజ్. ఆ కృతజ్ఞతతో ఈ వేడుకకి రావడం జరిగింది. నాకు మల్లేశం లాంటి మంచి సినిమానిచ్చిన రాజ్ కి ఈ వేదిక మీద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. '23' సినిమా కథ నాకు తెలుసు. ఈ కథని చేయమని రాజ్ గారు నా దగ్గరికి వచ్చారు. కొన్ని వేరే ప్రాజెక్ట్స్ వల్ల నేను చేయడం కుదరలేదు. చాలా గొప్ప సినిమా ఇది. ఇలాంటి గొప్ప ఆలోచన, కథతో ప్రేక్షకులు ముందుకు వస్తున్న రాజ్ గారిని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. చరిత్రలో ఇలాంటి ప్రశ్నలు అడగడం చాలా అవసరం. రాజుగారు లాంటి డైరెక్టర్ ప్రొడ్యూసర్ ఉండడం తెలుగు సినిమా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ట్రైలర్ చూసిన తర్వాత నేను చేసుంటే బాగుండేదని చిన్నఈర్ష్య కలిగింది. ఇలాంటి ఇంపార్టెంట్ సినిమాని తప్పకుండా ఆడియన్స్ చూడాలి. తెలుగు సినిమా పాటకి కొత్త గౌరవం తీసుకొచ్చిన చంద్రబోస్ గారు ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. చంద్రబోస్ గారి లాంటి గొప్ప రచయిత ఈ సినిమాకి పని చయడం చేయడం చాలా గర్వంగా ఉంది అన్నారు.

# ఆడియన్స్ ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన # సింగిల్



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ చసింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. మే 9న సింగిల్ సినిమా రిలీజ్ కాబోతుంది. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. కొత్త కథ, స్క్రీన్ ప్లే ఉంటుంది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఇంటర్వెల్ క్లైమాక్స్ కొత్తగా ఉంటాయి. అన్ని సన్నివేశాలు కూడా మనల్ని మనం రిలేట్ చేసుకునేలా ఉంటాయి. యంగ్‌స్టర్స్ అందరికీ చాలా బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఫ్యామిలీస్ కూడా హ్యాపీగా సినిమా చూడొచ్చు. మేము అనుకున్నది స్క్రీన్ మీదకి చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ సినిమా చూసి మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఎప్పటినుంచో గీతా ఆర్ట్స్ లో చేయాలి. లక్కీగా ఈ సినిమా కుదిరింది 100% కాన్ఫిడెన్స్ ఉన్న జోనర్ ఇది. ఈ జోనర్ లో గీత ఆర్ట్స్ తో చేయడం వెరీ వెరీ హ్యాపీ. డైరెక్టర్ కార్తీక్ రాజుతో నాకు టూ ఇయర్స్ ట్రావెల్ ఉంది. చాలా మంచి టీం తో కలిసి సినిమా చేశాం. సినిమా చూసి అందరూ హ్యాపీగా నవ్వుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు.. ఫైనల్ అవుట్ చూసుకున్నాక మీకు ఎలా అనిపించింది?

కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్‌టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్ గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్‌టైనర్ అవుతుందని అనిపించింది.

టైటిల్ సింగల్ అన్నారు.. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారు?

చాలా కొత్త క్లైమాక్స్ ఇది. అందరికీ నచ్చుతుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్ కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్ గా ఉంటుంది. అందరిని ఎంటర్‌టైన్ చేస్తుంది. సినిమాని కంప్లీట్ గా హైదరాబాద్ లో తీసాం హైదరాబాద్ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ ని ఇంత కొత్తగా ఎవరు చూపించలేదు. చాలా బెస్ట్ మూమెంట్స్ ని క్యాప్చర్ చేశాం.

వెన్నెల కిషోర్ క్యారెక్టర్ గురించి?

మా ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్ లేకపోయినా ఈ సినిమా లేదు. సినిమా చూసిన తర్వాత అది మీకే అనిపిస్తుంది. కిషోర్ వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుని 100% చేస్తున్నామని భావించాం.

# ప్రేమలో పడ్డ భాగ్యశ్రీ

ఈ మధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్న హీరోయిన్లలో భాగ్యశ్రీ బోర్సే కూడా ఒకరు. రవితేజ నటించిన "మిస్టర్ బచ్చన్" సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది భాగ్యశ్రీ బోర్సే. అయితే ఈ సినిమా అంచనాలు అందుకోవడం ఫెయిల్ అయింది. ఈ సినిమా వల్ల ఎవరైనా లాభ పడ్డారంటే అది ఒక్క హీరోయిన్ మాత్రమే. ఈ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే, తన తొలి సినిమాతోనే అదరగొట్టింది. సినిమా ఫలితం ఎలా ఉన్నా భాగ్యశ్రీ బోర్సే అందాలకు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. సినిమాలో తన అందాలతో ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. అమ్మడు లుక్స్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారింది. రామ్ పోతినేనితో ఓ సినిమా, విజయ్ దేవరకొండ నటిస్తున్న కింగ్‌డమ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ రెండు సినిమాలతో పాటు, మరో నాలుగు సినిమాలను లైన్లో పెట్టింది ఈ హాట్ బ్యూటీ. ఇదిలా ఉంటే భాగ్యశ్రీ బోర్సే గురించి ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతుంది. భాగ్యశ్రీ బోర్సే హీరో రామ్‌తో గాఢమైన ప్రేమలో ఉందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతుది. దానికి తగ్గట్టుగానే వీరి ప్రవర్తన కూడా ఉంది. ఇటీవల వీరిద్దరూ వేర్వేరుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు ఈ ప్రేమ వార్తలకు మరింత బలం చేకూర్చాయి. ఆ ఫోటోల్లోని నేపథ్యాలు ఒకేలా ఉండటంతో, వీరిద్దరూ ఒకే చోట ఉన్నారని నెటిజన్లు గుర్తించారు. అంతేకాకుండా, భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా రామ్ చేసిన ప్రత్యేకమైన పోస్ట్ కూడా అందరి దృష్టిని ఆకర్షించింది.



# మే 14న 'గేమ్ అఫ్ చేంజ్'

5వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో భారతదేశంలో జరిగిన కొన్ని చరిత్ర లో రాని నిజజీవితాల కథనాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో వస్తున్న చిత్రం 'గేమ్ అఫ్ చేంజ్'. జాతీయ, అంతర్జాతీయ నటి నటులతో సిద్ధార్థ్ రాజశేఖర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మలయాళ దర్శకుడు సిధిన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మించిన అంతర్జాతీయ చిత్రం 'గేమ్ అఫ్ చేంజ్'. ఈ చిత్రం ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇక సినిమా మే 14న అన్ని భాషల్లో చాలా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు సిధిన్ మాట్లాడుతూ "ఇక్కడ సాధారణ క్షణాలు అసాధారణమైన జీవన మలుపులుగా మారతాయి. 'గేమ్ ఆఫ్ చేంజ్' అనే సినిమా ఒక శక్తివంతమైన జీవన విధానాన్ని తీర్చిదిద్దే అస్త్రం వంటిది. సాధారణమైన క్షణాలు అసాధారణమైన మార్పులను రేకెత్తించిన పలు వ్యక్తుల ఆకర్షణీయమైన వ్యక్తిగత నిజ జీవిత కథనాలను మిళితం చేసి రూపొందించిన చిత్రమిది. భారతదేశ చరిత్రలో కుమార గుప్తుడు శా.శ 427లో నిర్మించిన నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో జరిగిన కొన్ని నిజ జీవితాల కథనాలతో ఈ చిత్రం వుంటుంది' అన్నారు. నిర్మాత సిద్ధార్థ్ రాజశేఖర్ మాట్లాడుతూ "2018లో 'ఇంటర్నెట్ లైఫ్ స్టైల్‌హబ్' ప్రారంభించి, ఇప్పటివరకు 30 వేల మందికి డిజిటల్ కోచింగ్ ఇచ్చాను. నేను ఇంగ్లీష్‌లో రాసిన 'యు కెన్ కోచ్' అనే పుస్తకం ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం సినిమా రంగంపై వున్న మక్కువతో ఈరోజు నిర్మాతగా, నటుడిగా 'గేమ్ అఫ్ చేంజ్' చిత్రం తో మీ ముందుకు వచ్చాను' అన్నారు.



# టెర్రరిజం, దేశ భక్తి వంటి అంశాలతో '6జర్నీ'



రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం '6జర్నీ. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 9న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ..సినిమా ఇండస్ట్రీలో ఎన్నో కష్టాలు పడ్డాను. ఇది వరకు తెలుగులో సమరం, కన్నడలో మరో చిత్రాన్ని చేశాను. ఇప్పుడు నా మూడో సినిమా 6 జర్నీ అంటూ ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. ఇది ఆరుగురి జీవిత ప్రయాణం. గోవా ట్రిప్‌ను ఎంజాయ్ చేసి సూసైడ్ చేసుకోవాలని అనుకునే ఓ బ్యాచ్ కథే '6జర్నీ'. అలాంటి వారి ప్రయాణంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? అన్నది ఈ సినిమా కథ. సమీర్, పల్లవి జంట అద్భుతంగా నటించింది. కొత్త అబ్బాయి విలన్‌గా అభిరాం చక్కగా నటించారు. కొత్త మ్యూజిక్ డైరెక్టర్, కొత్త ఫైట్ మాస్టర్ ఇలా అందరూ అద్భుతంగా పని చేశారు. నిర్మాతది మా ఊరే. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం. ఈ కథ ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్ ముందుకు వచ్చింది. వర్షాకాలంలో ఈ మూవీ షూటింగ్ చేశాం. షూటింగ్ సమయంలో ఎన్నో కష్టాలు వచ్చాయి. ప్రకృతి మాకు ఎంతో సహకరించింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా షూటింగ్ సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేశాం. క్లైమాక్స్ చాలా గొప్పగా ఉంటుంది. శ్రీరాముడు పుట్టిన నేల మీద ఉగ్రవాదులు దాడి చేయడం ఏంటి? ఇక్కడ యువత ఎలా పోరాడాలి అంటూ దేశ భక్తిని రేకెత్తించేలా క్లైమాక్స్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా క్లైమాక్స్ ఉంటుంది. సినిమా పూర్తిగా టెర్రరిజం మీదే నడుస్తుంది. అనుకున్న బడ్జెట్ కంటే కాస్త ఎక్కువే అయింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.